



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 292 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥
VOLUME :11 ISSUE : 292 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 28 JUNE 2025 PRICE : 5/- RS
Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur









# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక : 292 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం శనివారం 28 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 292 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM SAT 28 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

## ఏఐ హ్యాకథాన్ లో సీఎం చంద్రబాబు

- గుంటూరులో ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025
- హాజరైన సీఎం చంద్రబాబు
- టెక్నాలజీ వినియోగంపై ఆసక్తికర ప్రసంగం



టెక్నాలజీ సాయంతో ఆంధ్రప్రదేశ్ ని నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పోలీసులకు పిలుపినిచ్చారు. టెక్నాలజీతో దర్యాప్తు ఎలా చేయాలో వివేకా హత్య కేసే ఉదాహరణ అని చంద్రబాబు చెప్పారు. గుంటూరు ఆర్వీఆర్ అండ్ జేసీ కాలేజీలో నిర్వహించిన ఏఐ ఫర్ ఏపీ పోలీస్-హ్యాకథాన్-2025 కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. నేరాల కట్టడికి, వేగవంతమైన దర్యాప్తునకు పోలీస్ విభాగం టెక్నాలజీని వినియోగించుకునే అంశంపై ఈ హ్యాకథాన్ ఏర్పాటు చేసింది. ఏపీ పోలీస్ విభాగం, అమెరికాకు చెందిన 4 సైట్ ఏఐ సంస్థలు ఈ హ్యాకథాన్ నిర్వహించాయి. ఈ హ్యాకథాన్ లో 160కు పైగా టీములు పాల్గొన్నాయి. ఈ టీములతో సీఎం చంద్రబాబు కొద్ది సేపు ముచ్చటించారు. పోలీస్ విభాగంలో టెక్నాలజీని వినియోగించడం ద్వారా ఎలాంటి సేవలు అందించవచ్చు... పనితీరును ఏ విధంగా మెరుగుపరుచుకోవచ్చనే అంశంపై వారితో ముఖ్యమంత్రి చర్చించారు.

### వివేకా హత్య కేసు... గూగుల్ టేకవుట్

హ్యాకథాన్ కార్యక్రమానికి హాజరైన సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సులో ప్రసంగించారు. "రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధికి కట్టుబడి ఉంది. శాంతి భద్రతలు కంట్రోల్లో ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అందుకే ఉమ్మడి రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు కూడా శాంతి భద్రతలకు ఎక్కువ ప్రాధాన్యతనిచ్చానని స్పష్టం చేశారు. దీనికి పోలీస్ శాఖ సమర్ధవంతంగా పని చేయాలి. గతంలో మాదిరి కాకుండా పోలీసుల పనితీరు మారాలి. సహజంగా పోలీసులు పాత పద్దతులను అవలంభిస్తారు. కానీ ఏపీ పోలీసులు టెక్నాలజీ అవసరాన్ని గుర్తించి ఈ రకమైన హ్యాకథాన్ ఏర్పాటు చేయడం సంతోషం. పోలీసులు తమ దర్యాప్తులో టెక్నాలజీని విరివిగా వినియోగించాలి. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. నారాసుర రక్త చరిత్ర అంటూ విమర్శించారు. కానీ సీబీఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటికీ వాళ్లు మారలేదు. మాజీ సీఎం అయ్యుండి తెనాలిలో రౌడీ షీటర్లకు సంఘీభావం తెలిపారు. ఇటీవల పల్నాడు జిల్లాలో పర్యటనలో ఏం జరిగిందో అందరూ చూశారు. తప్పులు చేసి బుకాయిస్తున్నారు. ఇలాంటి బుకాయింపులను తిప్పికొట్టాలంటే టెక్నాలజీని ఉపయోగించక తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు.

### తాటతీస్తాం!

ప్రభుత్వంలో టెక్నాలజీని వినియోగిస్తున్నామని.. పోలీస్ విభాగం కూడా సాంకేతిక అందిపుచ్చుకుంటోందని.. దానికి ఈ హ్యాకథాన్ నిర్వహణే నిదర్శనమన్నారు. "వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందిస్తున్నాం. టెక్నాలజీ ద్వారా సేవలు అందించడమే కాదు... పాలనలో

వివరాలు 11లో..

## తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక



- రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో నివేదిక సమర్పణ
- దర్యాప్తు పురోగతి, నిందితుల పిటిషన్ల వివరాలు వెల్లడి
- విచారణకు నిందితులు ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపణ
- సాక్షులను బెదిరిస్తున్నారని నివేదికలో పేర్కొన్న సిట్

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసు కుంది. ఈ కేసుకు సంబంధించి సిట్ తన విచారణ నివేదికను సర్వోన్నత

వివరాలు 11లో..

## చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- ముఖ్యమంత్రి చంద్రబాబుపై ప్రశంసలు కురిపించిన యోగా గురు బాబా రామ్‌దేవ్
- దేశంలో చంద్రబాబు వంటి దార్శనిక నేత లేరని వ్యాఖ్య
- ఏపీ టూరిజం అభివృద్ధికి రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు ఖరారు
- హార్స్లీ హిల్స్‌లో ప్రపంచస్థాయి వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు చేయనున్న పతంజలి
- దిండిలో డెస్టినేషన్ వెడ్డింగ్ ప్రాజెక్టుపై ఆసక్తి చూపిన బాబా రామ్‌దేవ్
- టూరిజం క్యారవాన్‌లను జెండా ఊపి ప్రారంభించిన సీఎం చంద్రబాబు



ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక విజనరీ లీడర్ అని, దేశంలో ఆయనతో పోల్చదగిన ప్రజాహిత నాయకుడు మరొకరు లేరని ప్రముఖ యోగా గురు బాబా రామ్‌దేవ్ కొనియాడారు. విజయవాడలో జీఎఫ్ఎస్‌టీ టూరిజం కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న ఆయన, చంద్రబాబు నాయకత్వ పటిమపై ప్రశంసల జల్లు కురిపించారు. తెలుగు ప్రజల కోసం దేవుడు పంపిన వరంగా చంద్రబాబును అభివర్ణించారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో భారీ పెట్టుబడులకు వేదికగా నిలిచింది.

వివరాలు 11లో..

## ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- ప్రవాసాంధ్రుల అభ్యున్నతే ప్రధాన లక్ష్యమన్న రవికుమార్
- రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నారైలను భాగస్వాములను చేస్తామని వెల్లడి
- విదేశాల్లోని తెలుగు విద్యార్థులకు ఉద్యోగాల కల్పనపై ప్రత్యేక దృష్టి
- అమరావతిలో ఎన్నారై ఐకానిక్ టవర్ రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ ల మార్గనిర్దేశంలో పనిచేస్తానని స్పష్టీకరణ



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారు, ఏపీ నాన్-రెసిడెంట్ తెలుగు (ఏపీఎన్ఆర్‌టీ) సొసైటీ నూతన అధ్యక్షుడిగా డాక్టర్ వేమూరు రవికుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తాడేపల్లిలోని సంస్థ కార్యాలయంలో వేదమంత్రోచ్ఛారణల

వివరాలు 11లో..

## ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- ఎయిడెడ్ స్కూళ్లలో నియామకాలపై హైకోర్టులో విచారణ
- కోర్టు ఆదేశాలు పాటించలేదని విద్యాశాఖపై పిటిషన్ దాఖలు
- దీనిని కోర్టు ధిక్కరణగా పరిగణించిన న్యాయస్థానం




ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడెడ్ విద్యాసంస్థల్లో నియామకాల జాప్యంపై దాఖలైన కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై ఏపీ హైకోర్టు తీవ్రంగా స్పందించింది. గతంలో తాము ఇచ్చిన ఆదేశాలను అమలు చేయడంలో విఫలమ య్యారంటూ పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసింది.

వివరాలు 11లో..

## లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- ఇజ్రాయెల్ భీకర వైమానిక దాడులు
- హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా దాడి
- బంకర్ బస్టర్ బాంబులతో విరుచుకుపడ్డ సైన్యం
- భారీగా దెబ్బతిన్న భవనాలు, పలువురికి గాయాలు



ఇజ్రాయెల్, హమాస్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో మధ్యప్రాచ్యంలో మరోసారి యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. ఇజ్రాయెల్ తన దృష్టిని లెబనాన్ వైపు సారించింది. శుక్రవారం లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థకు చెందిన భూగర్భ స్థావరాలపై అత్యంత శక్తిమంతమైన 'బంకర్ బస్టర్' బాంబులతో విరుచుకుపడినట్లు ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. ఈ చర్యతో ప్రాంతీయంగా

వివరాలు 11లో..

## ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- ట్రంప్ వ్యాఖ్యలతో తీవ్ర దుమారం
- భగ్గుమన్న హిరోషిమా, నాగసాకి బాధితులు
- ఇది చాలా విచారకరం అన్న నాగసాకి మేయర్
- ట్రంప్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని హిరోషిమాలో నిరసనలు



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలు అంతర్జాతీయంగా తీవ్ర వివాదాన్ని రేపాయి. ఇరాన్‌పై అమెరికా ఇటీవల జరిపిన సైనిక దాడులను, రెండో ప్రపంచ యుద్ధాన్ని ముగించిన హిరోషిమా, నాగసాకి అణుబాంబు దాడులతో పోల్చడంపై జపాన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ట్రంప్ వ్యాఖ్యలపై అణుబాంబు దాడి బాధితులు, అధికారులు, ప్రజల నుంచి

వివరాలు 11లో..

## ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని



వైసీపీ కీలక నేత, మాజీ మంత్రి కొడాలి నాని గత ఎన్నికల తర్వాత సుదీర్ఘ విరామం అనంతరం తొలిసారిగా గుడివాడలో ప్రజల మధ్యకు వచ్చారు. ఓ దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం ఆయన శుక్రవారం గుడివాడ కోర్టుకు హాజరయ్యారు. చాలా కాలంగా రాజకీయాలకు, బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నాని, ఒక్కసారిగా కోర్టు ప్రాంగణంలో కనిపించడంతో వైసీపీ శ్రేణులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు.వివరాల్లోకి వెళితే, మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావుకు చెందిన వస్త్ర దుకాణంపై

వివరాలు 11లో..

- చాలా కాలం తర్వాత గుడివాడకు వచ్చిన కొడాలి నాని
- దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం గుడివాడ కోర్టుకు వచ్చిన కొడాలి
- నాని రాకతో కోర్టు ప్రాంగణానికి భారీగా చేరుకున్న వైసీపీ శ్రేణులు

## జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- సింగయ్య మృతి కేసులో మాజీ సీఎం జగన్‌కు తాత్కాలిక ఊరట
- నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దన్న న్యాయస్థానం
- ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన ఏపీ హైకోర్టు
- జగన్‌తో పాటు ఇతరులు దాఖలు చేసిన క్వాష్ పిటిషన్లపై విచారణ
- కేసు తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా

పల్నాడు జిల్లా రెంటపాళ్ల గ్రామంలో సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన ఘటనలో మాజీ సీఎం వైఎస్ జగన్‌కు ఏపీ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి దాఖలైన క్వాష్ పిటిషన్లపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, నిందితులపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అనంతరం తదుపరి విచారణను జులై 1వ తేదీకి వాయిదా వేసింది.పల్నాడు

వివరాలు 11లో..



## రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక



వివరాలు 11లో..

- పసుపు బోర్డ్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించనున్న కేంద్ర మంత్రి
- 29న మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- అక్కడి నుంచి నేరుగా నిజామాబాద్ పర్యటనకు పయనం
- అమిత్ షా పర్యటన కోసం భారీగా ఏర్పాట్లు చేస్తున్న బీజేపీ శ్రేణులు

# పేదలందరికీ పక్కా ఇళ్లు కట్టిస్తాం నాణ్యతకు పెద్దపీట వేస్తాం





- పేదలందరికీ సకల సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టిస్తాం
- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
- విశాఖ, అనకాపల్లి జిల్లాల్లోని గృహ నిర్మాణ లేవుట్ల పరిశీలన, లబ్ధిదారులతో మాటామంతి

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్టణం, జూన్ 27 :** రాష్ట్రంలోని పేదలందరికీ సకల సౌకర్యాలతో కూడిన పక్కా ఇళ్లు కట్టిస్తామని, ఎన్.టి.ఆర్. కాలనీల్లోని పెండింగ్ పనులను అతి త్వరలోనే పూర్తి చేసి ఇళ్లను అందుబాటులోకి తీసుకొస్తా మని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. శుక్రవారం విశాఖపట్ట ణం జిల్లా ఆనందపురం మండలంలోని గిడిజా ల, అనకాపల్లి జిల్లా సబ్బవరం మండలంలోని పైడివాడ అగ్రహారం గృహ నిర్మాణ లేఅవుట్లను స్థానిక ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, పంచ కర్ల రమేశ్ బాబులతో కలిసి ఆయన సందర్శిం చారు. నిర్మాణాల కోసం అందుబాటులో ఉంచిన ఇనుము, ఇసుక, ఇతర ముడిసరుకు లను, నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను పరిశీలించా రు. ఆయా లేఅవుట్లలో ఉన్న తాజా పరిస్థితిని పరిశీలించి అక్కడి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లేవుట్ల పరిధిలో ఏర్పాటు చేసిన సభల్లో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళిక లేకపోవటం వల్ల ఇబ్బందులు తలెత్తాయని, ఆ లోపాలను సరిదిద్ది నాణ్యమైన రీతిలో ఇళ్లను నిర్మించి పేదలందరికీ అందజేస్తా మని మంత్రి ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహకారాన్ని స్వయం సహాయక సంఘాల మహిళలు సద్విని యోగం చేసుకొని సొంతింటి కళను నెరవేర్చుకో వాలని సూచించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల వారు ఆర్థికపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో చర్చకు వచ్చిందని, ఆ మేరకు ప్రస్తుతం అంది స్తున్న నగదుకు అదనం బీసీ, ఎస్సీలకు రూ.50, 000, మైదాన ప్రాంత ఎస్టీలకు రూ.75వేలు, గిరిజన ప్రాంతాల్లో ఉండే ఎస్టీలకు రూ.1లక్ష అదనపు సాయం అందిస్తామని చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా గ్రామీణ ప్రాంతంలో ఉండే వారికి 3 సెంట్లు, పట్టణ ప్రాంతం వారికి 2 సెంట్లు స్థలం ఇస్తామని పేర్కొన్నారు. ఎన్.టి.ఆర్. కాలనీలకు సమీపంలో దుకాణ సముదాయాలు వచ్చేలా చర్యలు తీసుకుంటామని, పేద ప్రజల ఆర్థిక శక్తి పెరిగేలా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.నాణ్యతకు పెద్దపీట వేస్తాం సకల సౌకర్యాలు కల్పిస్తాం.ఆనందపురం మండలం గిడిజాల, సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం లేఅవుట్లను చూసిన మంత్రి పెద్దపెద్ద లేఅవుట్లు వేశారు గానీ, మౌలిక వసతుల విషయంలో ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టలేకపోయారని అభిప్రాయపడ్డారు. జలజీవన్ మిషన్, అమృత్ పథకాలను సరిగా గత పాలకులు వినియోగించుకోలేకపోయారని, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవ వల్ల ఆ పథకాలను గడువును కేంద్రం పెంచిందని గుర్తు చేశారు. వాటిని సద్వినియోగం చేసుకోవటం ద్వారా ప్రతి ఎన్.టి.ఆర్. కాలనీకి అతి త్వరలోనే తాగునీటి సదుపాయం కల్పిస్తామని, రెండు మూడు నెలల్లో విద్యుత్ సౌకర్యం కల్పిస్తామని పేర్కొన్నారు. నాణ్యమైన వస్తువులను, ముడి సరకులను వినియోగించాలని అధికారులకు దిశానిర్దేశం చేశామని చెప్పారు. పేదలు పదికాలాల పాటు ఉండేలా నివాసయోగ్యమైన రీతిలో ఇళ్లు కట్టి ఇస్తామని ఉద్ఘాటించారు. వీలైనంత త్వరలో పెండింగ్ పనులు పూర్తి చేస్తామని చెప్పారు. తాత్కాలికంగా జీవీఎంసీ, వీఎంఆర్డీఏ నుంచి సహకారం తీసుకొని విద్యుత్, తాగునీటి వసతి కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. 2014-19 కాలంలో చంద్రబాబు నాయుడు హయాంలో పేదల ఇళ్ల నిర్మాణాలకు అంకురార్పణ పలికామని, రూ.2.50 లక్షలు అందించామని గుర్తు చేశారు. ఎస్సీ, బీసీ వర్గాలకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతా మని పేర్కొన్నారు. గిడిజాలలో 45.76 ఎకరాల్లో 2,098 ప్లాట్లు వేశామని, 1869 మంది లబ్ధిదా రులకు మంజూరు చేశామని వివరించారు. పైడివాడ అగ్రహారంలో 320.83 ఎకరాల్లో వేసిన లేఅవుట్ లో 10,228 ప్లాట్లు ఉన్నాయని, 8925 మందికి ఇళ్లు మంజూరు చేశామని వెల్లడించారు.

రాజకీయ పరమైన విభేదాలకు తావు లేకుండా గృహనిర్మాణ పథకాన్ని పటిష్టం గా అమలు చేస్తామని మంత్రి పార్థసారధి పేర్కొన్నారు. అవకతవకలపై లోతైన విచారణ జరిపిస్తాం,గృహ నిర్మాణ లేఅవుట్లలో, ఇళ్ల నిర్మాణాల విషయంలో జరిగిన అవకతవకలపై లోతైన విచారణ చేయిస్తామని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. గిడిజాల, పైడివాడ అగ్రహారం లేఅవుట్ల సందర్శనలో స్థానిక నేతలు, ప్రజలు కొన్ని సమ్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా సానుకూలంగా స్పందించిన ఆయన తప్పు చేసిన వారిని విడిచిపెట్టబోమని పేర్కొన్నారు. సకాలంలో పనులు పూర్తి చేయని గుత్తేదార్లను అవసరమైతే తొలగిస్తామని చెప్పారు. అనర్హు లు ఉంటే వారిని కూడా తొలగిస్తామని, అర్హు లైన వారికి తిరిగి మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఆయా లేఅవుట్లలో ఇంకా ప్లాట్లు మిగిలి ఉన్నాయని ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు మంత్రి దృష్టికి తీసుకురాగా.. అర్హత ఉండి ఇల్లు రానివారు ఉంటే వారికి ఇవ్వాలని అధికారులకు సూచించారు. గిడిజాల, పైడివాడ అగ్రహారంలో అక్కడి స్థానికులు మంత్రితో మాట్లాడుతూ ఇక్కడ విశాఖ నగరానికి చెందిన వారికే ఇళ్లు మంజూరు చేశారని, స్థానికులమైన మాకు ఇవ్వలేదని చెప్పగా మంత్రి సానుకూ లంగా స్పందించారు. పీఎంఏవైలో భాగంగా ఇళ్లు రానివారిని గుర్తించి ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. చేసే పనిలో చిత్తశుద్ధి గతంలో లోపించిందని.. ఇప్పుడు అలాంటి పరిస్థితి రాదని పేర్కొన్నారు. సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నాం.67.50 కోట్ల మందికి తల్లికి వందనం ఇస్తున్నామని, పెన్షన్ ఒకేసారి వెయ్యి పెంచామని, రూ.మూడు నుంచి నాలుగు వేలకు పెంచి 65 లక్షల మందికి ఇస్తున్నామని మంత్రి పార్థసారధి వెల్లడించారు. పేదల సంక్షేమం, యువత ఉద్యోగాల కోసం ముఖ్యమంత్రి తపన పడుతున్నారని, ఆయన వల్ల రాష్ట్రానికి విరివిగా పెట్టుబడులు వస్తున్నాయని పేర్కొ న్నారు. అయితే కొంతమంది గిట్టని వారు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్షంపై మంత్రి పరోక్షంగా విమర్శలు సంధించారు.

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్ బాబు మాట్లాడుతూ త్వరితగతిన మౌలిక వసతులు కల్పించాలని, అదనపు ఆర్థిక సాయం మంజూరు చేసి పండగ వాతావరణంలో ఇళ్లను ప్రారంభించేందుకు సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. మిగిలి న సైట్లను స్థానిక ప్రజలకు కేటాయించుకునేం దుకు అవకాశం కల్పించాలని కోరారు. రెండు చోట్లా మంత్రి లబ్ధిదారులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.గృహ నిర్మాణ లేఅవుట్ల సందర్శనలో మంత్రితో పాటు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్ బత్తుల తాతయ్యబాబు, ఏపీ గ్రోవర్స్, ఆయిల్స్ అండ్ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, ఇతర ప్రజా ప్రతినిధులు, హౌసింగ్ పీడీ సత్తిబాబు, ఈఈ శ్రీనివాసరావు, డీఈలు, ఈఈ లు, సమాచార పౌర సంబంధాల శాఖ జేడీ వి. మణిరామ్, డీడీ కె. సదారావు, ఇతర అధికా రులు ఉన్నారు.



# దేశభక్తి దాటి మానవతా వైపు: పేదవాడి కోసం గుండె చలించిన జవాను

**సువర్ణపురం, మందస (శ్రీకాకుళం జిల్లా) పెన్ పవర్, జూన్ 27**:దేశసేవలో నిత్యం ప్రాణాలను పణంగా పెట్టే భారత సైనికులు, తమ దేశ భద్రతకే కాదుఇప్పుడు మానవతా పరంగా సమాజాన్ని సుద్ధీ చేసేందుకు కూడా ముందుకు వస్తున్నారు. ఇందుకు తాజా నిదర్శనం తలగాన తారకేశ్వరరావు గారి విన్నపం.

శ్రీకాకుళం జిల్లా మందస మండలం సువర్ణపురానికి చెందిన తారకేశ్వరరావు భారత సైన్యంలో విధులు నిర్వహిస్తున్నారు. దేశానికి అంకితమైన ఈ సైనికుడు తన పక్కనున్న పేదవాడి బాధను చూసి మనసు మేళపెట్టుకోలేకపోయాడు. వైద్యం, విద్య వంటి మౌలిక అవసరాలకు నోచుకోలేని స్థితిని చూసి కేవలం భావోద్వేగంతోనే కాక, తన వేతనం నుంచే తార్కికంగా మార్గం సూచిస్తూ, నేరుగా దేశ ప్రధాని నరేంద్ర మోదీకి ఓ లేఖ రాశారు.

“మన జీతాల్లో నెలకు ?1000 తగ్గించండి సార్. మేము పేదవాళ్లం అయిపోము. కానీ ఆ డబ్బుతో ఒక పేదవాడికి మంచి వైద్యం, విద్య లభిస్తే, అది అసలైన దేశసేవ అవుతుంది” అని తారకేశ్వరరావు విన్నవించారు. ఇది కేవలం ఓ లేఖ కాదు%ొ% ఓ జవాను గుండె చప్పుడు.

ప్రధాని మోదీకి ఈ లేఖను ఒక నాయకుడిగా కాక, దేశ తండ్రిగా భావించి రాశారు తారకేశ్వరరావు. ఇది వ్యక్తిగత బాధను అధిగమించిన ఒక సార్వత్రిక సమస్యపై వెలువడిన గొంతు. దేశంలోని ప్రతి సైనికుడి మదిలో ఇలాంటి ఆలోచన చిగురిస్తే, అది ఒక విప్లవాత్మక సామాజిక మార్పునకు నాంది అవుతుంది.

### అంతర్వేదనలోంచి వెలసిన మార్గదర్శకత్వం

తారకేశ్వరరావు విన్నపం దేశంలోని లక్షలాది కేంద్ర, రాష్ట్ర ఉద్యోగులకు కూడా ఆలోచన కలిగించేలా ఉంది. ప్రతి ఉద్యోగి తన వేతనంలో చిన్న మోతాదులో భాగాన్ని స్వచ్ఛందంగా విరాళంగా ఇస్తే, ప్రభుత్వ రంగ విద్య, వైద్యం రంగాలు అభివృద్ధి చెందడం ద్వారా సామాన్య ప్రజలకు మేలు కలుగుతుంది. ప్రైవేట్ ఆసుపత్రులపై ఆధారపడే అవసరం తగ్గుతుంది. మెడికల్ మాఫియాకు అడ్డుకట్ట పడుతుంది. ప్రభుత్వ స్కూళ్లపై నమ్మకం పెరిగి, అవి తిరిగి గౌరవ స్థానం పొందే రోజులు చేరువవుతాయి.

### మానవతా స్ఫూర్తికి ప్రతిరూపం


తారకేశ్వరరావు విన్నపం ఒక ఫైల్ లోంచి రాలేదు%ొ% అది




గుండెలోంచి వచ్చింది. ఇది మనకు గుర్తుచేస్తోందిమార్పు కోసం పెద్ద బడ్జెట్లు, ప్రకటనలు అవసరం లేదు. ఒక్క మనిషి తలంపు, ఒక్క అడుగు చాలును. ఆ సంకల్పం మార్గాన్ని చూపుతుంది. ఒక్కో అడుగు వేయడం మొదలైందంటే, లక్షల అడుగులు అనుసరిస్తాయన్న నమ్మకమే ఈ కథనానికి ప్రాణం.

# పెన్ పవర్
## ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | మన్యం | విజయనగరం | విశాఖపట్నం | అనకాపల్లి | అల్లూరి జిల్లా

# జోన్ 8లో ఆగని అవినీతి!



::2::

14. Sri U. Rama Krishna, the then Town Planning Officer, Zone-VIII, GVMC. Visakhapatnam
15. Sri D. Tejaswara Rao, the then Town Planning Officer, Zone-VIII, GVMC. Visakhapatnam
16. Sri G. Vijaya Kumar, the then Town Planning Supervisor, Zone-VIII, GVMC. Visakhapatnam
17. Smt. P. Prameela Rani, the then Town Planning Supervisor, Zone- VIII, GVMC. Visakhapatnam
18. Smt. S. Laxmi Jyothi, the then Town Planning Supervisor, Zone-VIII, GVMC. Visakhapatnam
19. Kum. Chetti Anitha, the then Town Planning Building Overseer, Zone-VIII, GVMC. Visakhapatnam
20. Sri B. Raviteja, the then Ward planning and regulatory Secretary, GVMC, Vepagunta, Zone-VIII, Visakhapatnam
21. Smt. Reddi Aruna, the then Ward planning and regulatory Secretary, GVMC, Vepagunta, Zone-VIII, Visakhapatnam
22. Smt. G. Swapna, the then Ward planning and regulatory Secretary, GVMC, Vepagunta, Zone-VIII, Visakhapatnam.
23. Sri P.V.V.S. Srinivasa Murthy, the then Superintendent GVMC, Vepagunta, Zone- VIII, Visakhapatnam.
24. Sri P. Appalanaidu, the then G1 Clerk GVMC, Vepagunta, Zone-VIII, Visakhapatnam.

2. Now, therefore, in exercise of the powers conferred by sub rule (1) and (2) of Rule 24 of the Andhra Pradesh Civil Services (CCA) Rules, 1991, the disciplinary authority hereby directs:

i. That disciplinary action against all the said Government Servants shall be taken in common proceedings.

ii. That Government shall function as the Disciplinary Authority for the purpose of the common proceedings and shall be competent to impose the penalties specified in Rule 9 of APCS (CCA) Rules, 1991.

iii. That the procedure laid down in rule 20 of APCS (CCA) Rules, 1991, shall be followed in the said proceedings.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF ANDHRA PRADESH)

S SURESH KUMAR
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
All Charged Officers through the Commissioner, G.V.M.C., Visakhapatnam /the DTCP, A.P., Mangalagiri.
The Commissioner, G.V.M.C., Visakhapatnam.
The DTCP, A.P., Mangalagiri.
Copy to:
The DG, ACB, Vijayawada.
Sf/Sc (E.No:2619381)

// FORWARDED BY ORDER//

SECTION OFFICER.




కమర్షియల్ షాపులు ప్లాన్‌తో బృందావనం ఫంక్షన్ హాల్‌గా మార్చిన ఫోటో..




రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాన్‌తో మొత్తం అక్షయ ఫంక్షన్ హాల్‌గా మార్పు

- ఏసీబీకి చిక్కుతున్నా అధికారుల్లో మారని తీరు!
- ప్రభుత్వ శాఖల్లో పెచ్చుమీరిన అక్రమాలు!
- దాడుల్లో దొరుకుతున్నా..కొనసాగుతున్న వసూళ్ల పర్వం!
- 24 మంది అధికారులపై క్రమశిక్షణ చర్యలు సిఫార్సు చేసింది ఏసీబీ!
- ఏసిబి చర్యల సిఫార్సును పట్టించుకోని మంగళగిరి డిటిసిపి కార్యాలయం!
- త్వరలో బయటపడునున్న ఏసిపి రామలింగరెడ్డి వ్యవహారం!

**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 27 :** ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలు పెంచుతున్నా.. పీఆర్సీలు ప్రకటిస్తున్నా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ విభాగాల్లో కొందరు ఉన్నతస్థాయి నుంచి దిగువస్థాయి వరకు అధికారులు అవినీతికి పాల్పడుతున్నారు. సామాన్యులు ప్రభుత్వ కార్యాలయాలకు ఏ పనుల కోసం వెళ్లినా కాసులే పరమావధిగా మారి, ఏసీబీ, విజిలెన్స్ అధికారులు అవినీతి ఉచ్చులో చిక్కుకుంటున్నారు. ఇలాంటి ఘటనల్లో కొందరు మాత్రమే పట్టుబడతుంటే.. మిగిలిన వారేమో దర్జాగా కాలుమీద కాలువేసుకుని, తమ వసూళ్లపర్వాన్ని కొనసాగిస్తున్నారు. జిల్లాలో ప్రతీఏటా ఏసీబీ దాడుల్లో ఎక్కువ కింద స్థాయి అధికారులే పట్టుబడుతున్నారు. అందులో ప్రధానంగా విశాఖ మున్సిపల్ శాఖ ఒకటి. విజిలెన్స్, అవినీతి నిరోధకశాఖ, లోకాయుక్త వంటి సంస్థలు ప్రతిష్టాత్మకంగా దాడులు నిర్వహిస్తున్న అవినీతి మాత్రం యథావిధిగానే కానసాగుతోంది. ముఖ్యంగా మునిసిపల్ కార్పొరేషన్లో పట్టణ ప్రణాళిక, హౌస్ టాక్స్, ల్యాండ్ సర్వే తదితర ప్రభుత్వశాఖల్లో పైసలు లేకుండా పనులు జరిగే పరిస్థితి కనిపించడంలేదు. ప్రతీ పనికి రేటు పెట్టి, మరీ వసూలు చేస్తున్నారు. ఇంకొందరు డబ్బులు తీసుకుని కూడా పనులు చేయకుండా తిప్పించుకుంటున్న వారూ ఉన్నారు. ఇలాంటి అధికారులతో విసిగి వేసారిపోతున్న వారు అవినీతి నిరోధకశాఖ వద్దకు వెళ్లి గోడు వెళ్లగక్కుతున్నారు. ఆ తరువాతే ఏసీబీ, విజిలెన్స్, లోకాయుక్త అధికారులు రంగంలోకి దిగి, నిఘాపెట్టి అవినీతి అధికారులను పట్టుకుని కేసులు నమోదు చేస్తున్నారు. అయినా అవినీతికి అలవాటుపడిన వారు తమకేమిలే అన్నట్టు తమ పనితాము చేసుకుంటూ పోతున్నారు.

### జీవీఎంసీ, రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగాల్లో అక్రమాలెన్నో..


జోన్ ఎనిమిది పట్టణ ప్రణాళిక, రెవెన్యూ, ల్యాండ్ సర్వే విభాగంలో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకుంటున్నాయి. బిల్డింగ్ అప్లైన్ అనుమతుల నుంచి ఇంటి పన్నులు, రెవెన్యూ సర్వేల ఎన్ఓసీల వరకు సొమ్ములు లేకుండా ఫైళ్లు కదడంలేదు. కమర్షియల్, రెసిడెన్షియల్, అపార్ట్మెంట్ లకు మార్ట్ గేజ్ లేక ఆక్యుపెన్సి సర్టిఫికెట్(ఎన్ఓసీ)లు జారీ సమయంలో రూ.లక్షల్లో అవినీతి జరుగుతోంది. చిన్నా, చితక పనికి కూడా రూ.5వేల నుంచి రూ.10వేలు ముట్టజెబితేనే అవి ముందుకు పడే పరిస్థితి ఉంది. వివాదాల భూముల్లో సర్వే రిపోర్టుకు సుమారు రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు ముక్కుపిండి వసూలు చేస్తున్నారని ఆరోపణలున్నాయి. జీవీఎంసీ హౌస్ టాక్స్(ఇంటి పన్నులు) విభాగములో కూడా అవినీతి విచ్చలవిడిగా సాగిస్తూనే ఉన్నారు. నూతనంగా నిర్మించే వ్యాపార సముదాయాలు, కాలేజీలు, విద్యాలయాలు, కమర్షియల్ కాంప్లెక్స్ లు, షాపులకు టౌన్ ప్లానింగ్ (ఆక్యుఫెన్సీ) ఎన్ఓసీలు ఫైల్లు, రికార్డులు ఇవ్వకుండానే ముడుపులు తీసుకొని హౌస్ టాక్స్ లు వేసేస్తున్నారు. దీనివలన ప్రభుత్వ ఆదాయం భారీగా గండి పడుతుంది. విచ్చలవిడిగా లంచాలు బుక్కుతున్న ఉద్యోగులకు చీమ కుట్టినట్లు లేకపోవడంపై గ్రేటర్ ప్రజలంతా చీ..చీ అంటూ ముఖాన ఉమ్మితున్నారు. ఎందుకురా మీ బతుకులంటూ శాపాలు పెడుతున్నారు. లంచాలు రాబంధులా శవాలను పీక్కుతింటునట్టు.. తింటున్నారని, ఎంతో పవిత్రమైన ఉద్యోగాలను ప్రజలకు సేవాకు కాకుండా అక్రమ సంపాదనను బొక్కుతుంటున్నారని ఆరోపిస్తున్నారు. ప్రజలు ఏ పనికి వచ్చినా దానికి ఒక రేటు ఫిక్స్ చేయడంతో నోరు మెదపకుండా లక్షల్లో లంచాలు చెల్లిస్తున్నారు. దీనివల్ల ప్రభుత్వ వ్యవస్థలకు జరుగుతున్న నష్టాలు ఎవరు పుడ్చుతారు. ప్రభుత్వ శాఖల్లో ఏ శాఖ చూసినా ఏమున్నది గర్వకారణమన్నట్లు అన్ని శాఖల్లో అవినీతి కంపు దొర్లుతుంది. పందులకన్నా హీనంగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలో ఏ మూల చూసిన అవినీతి నిరోధికశాఖకు పట్టుబడుతున్నారు. లంచం తీసుకుంటూ పట్టుబడితే పరువు పోతుందన్న భయంలేదు. మహా అయితే నాలుగు రోజులు జైలుకు వెళ్తామనే భావం ప్రభుత్వ ఉద్యోగుల్లో అధికంగా ఉంది. బాధ్యతగల కొలువుల్లో ఉంటూ..లంచం తీసుకోవడం దొంగతనంతో సమానం కాదా..? చిన్న చిన్న దొంగతనం చేసేవారు దొంగల్కెతే..ప్రభుత్వ ఖజనాలకు రావలసిన కోట్లు రూపాయల ప్రజాధనాన్ని దోచేస్తున్న అధికారులు కూడా నేరస్థులగా పరిగణించాలి. లంచం తీసుకుంటూ..అవినీతికి పాల్పడున్న ఉద్యోగిని వెంటనే ఉద్యోగం పోయే పరిస్థితి రావాలి. మరల ఎట్టి పరిస్థితుల్లో కొలువులకు రాకుండా ప్రభుత్వ చట్టాలు చేయ్యాలని గ్రేటర్ ప్రజల ఆవేదన.

### 24 మంది అధికారులపై క్రమశిక్షణ చర్యలు సిఫార్సు చేసింది ఏసీబీ..

2023 నవంబర్ మూడు, నాలుగవ తేదీలలో విశాఖపట్నం, మునిసిపల్ కార్పొరేషన్, వేపగుంట, జోన్-8, టౌన్ ప్లానింగ్ విభాగం పరిధిలోని ఎనిమిది అనధికార భవనాలపై యాంటీ కరప్షన్ బ్యూరో (ఏసీబీ) నిర్వహించిన పబ్లిక్ సర్వీసెస్ ఎమ్.ఏ మరియు యుడి విభాగం తనిఖీలు నిర్వహించినప్పుడు ఆశ్చర్యకరమైన నిజాలు బయటపడ్డాయి. అందులో వేపగుంట, జోన్-8, టౌన్ ప్లానింగ్లో పనిచేసిన 24 మంది అధికారులు చేసిన అక్రమ నిర్మాణాలు, అవినీతి బాగోతాలు బయటపడ్డాయి. అందులో ఇద్దరు డిప్యూటీ సిటీ ప్లానర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్లు 8, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్స్ 6, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్స్ 3, టిపిబిఓ 1, వార్డ్ ప్లానింగ్ సెక్రటరీలు 3, రెవెన్యూ సూపర్డెంట్ 1, క్లర్క్ 1రి పైన ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ (వర్గీకరణ, నియంత్రణ మరియు అప్పీల్) నియమాలు, 1991లోని రూల్-24 ప్రకారం సాధారణ క్రమశిక్షణా చర్యలు తీసుకోమని, అవినీతి నిరోధక శాఖ విజయవాడ, మంగళగిరి డిటిసిపి కార్యాలయం, చీఫ్ సెక్రటరీకి జారీ చేయబడ్డాయి. వీళ్లపై ఇప్పటివరకు డిమోట్ గానీ, క్రమశిక్షణ చర్యలు గాని తీసుకోలేదు. ఒక్క జోన్లోనే ఇంతమంది అధికారులు దర్జాగా అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారంటే.. అందుకు కారణం తప్పు చేస్తే శిక్షిస్తారనే భయం లేకపోవడం, ఉన్నతాధికారులు కిందస్థాయి ఉద్యోగులతో అంటకాగడం వల్లనే అవినీతి, అక్రమాలు పెచ్చిమిరుపోతున్నాయి. తప్పు చేస్తే ఉద్యోగం పోతుందనే భయం లేకపోవడంతో అక్రమ సంపాదనలో కోట్లు పడగలెత్తుతున్నారు. ఉన్నతాధికారుల్లో లంచగొండిలు ఎక్కువవ్వడంతో దేన్నైనా కొనవచ్చునే ఆలోచనతో విచ్చలవిడిగా అక్రమాలకు పాల్పడుతున్నారని దీనిబిట్టే తెలుస్తుంది. ఇప్పటికైనా తప్పు చేసిన అధికారులను సాధారణ శిక్షలతో కాకుండా కఠినమైన శిక్షలు పడేవిధంగా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని మేధావులు కోరుతున్నారు.

### త్వరలో బయటపడునున్న ఏసిపి రామలింగరెడ్డి వ్యవహారం!

కొందరు రియల్ ఎస్టేట్ బిల్డర్లు, వ్యాపారవేత్తలు ఇష్టానుసారంగా టౌన్ ప్లానింగ్ అనుమతులకు వ్యతిరేకంగా కళ్యాణ మండపాలు, అదనపంతస్తులు, నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మాణాలు చేస్తున్నా అసిస్టెంట్ సిటీ ప్లానర్ రామలింగారెడ్డి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గోపాలపట్నం పెట్రోల్ బంక్ నుంచి సింహాచలం వెళ్లే రోడ్లో జీవీఎంసీ 93వ వార్డు, విరాట్ నగర్ బస్ స్టాప్ వెనుక బిఏ.నెం.1086/2748/బి/జెడి8/విఏఆర్/2024 అక్షయ కన్వెన్షన్ హాల్ స్టిల్ట్ పార్కింగ్, గ్రౌండ్ కళ్యాణ మండపం, ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫ్లోర్లు రెసిడెన్షియల్గా అనుమతులు తీసుకొని, పూర్తిగా ఫంక్షన్ హాలుగా మార్చారు. అదే వార్డు, శ్రీనివాసనగర్, గ్యాస్ ఏజెన్సీ పక్కన బిఏ.నెం.1086/0465/బి/జెడ్8/పిఏఎమ్/2024, స్టిల్ట్ పార్కింగ్, గ్రౌండ్, ఫస్ట్, సెకండ్, థర్డ్ ఫోర్త్ టిడిఆర్ ఫ్లోర్లు థర్డ్ లో షాపు, హాలు, ఫోర్త్ షాపులు, రూమ్స్, హాల్ కి అనుమతులు తీసుకొని, కమర్షియల్ షాపులకు బదులు బృందావని ఫంక్షన్ హాల్ గా మార్చేశాడు. బృందావనం ఫంక్షన్ హాల్, అక్షయ కన్వెన్షన్ హాల్, ప్లాన్ కి విరుద్ధంగా కళ్యాణ మండపాలు కట్టుకోవడానికి ఎల్టిపిలతో కుమ్మక్కై ఏసీపీ రామలింగరెడ్డే అవినీతికి పాల్పడ్డారని, అందుకే టౌన్ ప్లానింగ్ నిబంధనలకు వ్యతిరేకంగా ఫంక్షన్ హాల్లు నిర్మించినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అక్రమ నిర్మాణాల ప్లాట్ విస్తీర్ణం, ఎంత మేరకు నిబంధనలు ఉల్లంఘించారనే దానిపై అధికారులు అంచనా వేస్తూ..అంతమేరకు ఎల్టిపిల ద్వారా లక్షల్లో వసూళ్లకు పాల్పడ్డారని స్థానికుల విశ్వసనీయ సమాచారం. అంటే ప్రజలు ఎంత ఎక్కువ ఉల్లఘనలకు పాల్పడితే అంత డబ్బు అందుతుందనే భావనలో రెడ్డిగారు ఉన్నారని, జోన్లో ఇలాంటి నిర్మాణాలు కోకొల్లలుగా ఉన్నాయని, త్వరగా ఏసీబి, విజిలెన్స్ అధికారులు ఎంక్వైరీ మొదలుపెడితే రెడ్డిగారి మరిన్ని అవినీతి అక్రమాల వ్యవహారం బయటపడతాయని స్థానికులు ఆరోపిస్తున్నారు!



GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT

Public Services – M.A&U.D Department – Surprise Check conducted by the A.C.B., on the O/o Town Planning Section, Zone-VIII. Vepagunta, GVMC, Visakhapatnam and also eight unauthorized under construction buildings situated under the jurisdiction of Zone-VIII, Vepagunta, GVMC, Visakhapatnam on 03.11.2023 & 04.11.2023 - Disciplinary action against D.Rambabu, the then Dy.City Planner and Twenty three (23) others of Town Planning Officials of Zone-VIII, Vepagunta, GVMC, Visakhapatnam for allowing unauthorized constructions by indulging in irregular practices, while discharging their duties – Common Disciplinary Proceedings under Rule-24 of Andhra Pradesh Civil Services (Classification, Control and Appeal) Rules, 1991 - Orders - Issued.

MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (VIG.I) DEPARTMENT

G.O.RT.No. 66 Dated: 31-01-2025

Read:-

From the D.G., ACB, Vijayawada, SC.No.26/DES-WVP/2023-S.11, dated: 25.09.2024.

-oOo-

ORDER:

Whereas, the Government Servants specified below are jointly concerned in a disciplinary case, while working in Zone-VIII, Vepagunta, GVMC, Visakhapatnam:

1. D.Rambabu, the then Dy.City Planner, Zone-VIII, Vepagunta, GVMC, Visakhapatnam.
2. Smt K. Padmaja, the then Dy. City Planner, Town Planning, GVMC, Zone-VIII, Visakhapatnam.
3. Sri K.V. Bhaskar Babu, the then Asst. City Planner, GVMC, Zone-VIII, Visakhapatnam.
4. Sri P. Madhu Kumar, the then Asst. City Planner, GVMC, Zone-VIII, Visakhapatnam.
5. Sri K.V. Krishna Rao, the then Asst. City Planner. GVMC, Zone-VIII, Visakhapatnam.
6. Sri K. Venkateswara Rao, the then Asst. City planner, GVMC, Zone- VIII, Visakhapatnam.
7. Sri I.V. Ravanamurthy, the then Asst. City planner, GVMC, Zone-VIII, Visakhapatnam.
8. Sri Sastry Shabnan, the then Asst. City planner, GVMC, Zone-VIII, Visakhapatnam.
9. Sri K. Jayaram, the then Asst. City planner, GVMC. Zone-VIII, Visakhapatnam.
10. Sri S. Vekateswara Rao (I/c) the then Asst. City Planner, GVMC, Zone-VIII, Visakhapatnam.
11. Sri M. Tirupathi Rao, the then Town Planning Officer, Zone-VIII, GVMC. Visakhapatnam
12. Sri Ch. Raghu Nadha Rao, the then Town Planning Officer, Zone- VIII, GVMC. Visakhapatnam
13. Sri CS Praveen Kumar, the then Town Planning Officer, Zone-VIII, GVMC. Visakhapatnam

(P.T.O)

# వైసీపీ బలోపేతమే లక్ష్యం

- 42వ వార్డు వైయస్సార్సీపి అధ్యక్ష పదవిపై హర్షం
- వాసుపల్లినీ మర్యాద పూర్వకంగా కలిసిన బీశెట్టి ప్రసాద్



**విశాఖ దక్షిణం,పెన్ పవర్, జూన్ 27 :**దక్షిణలో వైఎస్ఆర్సిపి బలోపేతమే లక్ష్యంగా పని చేస్తామని 42వ వార్డు నూతన వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు బీసెట్టి ప్రసాద్ అన్నారు. ఆసీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ని బీశెట్టి ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. సాలు వా కప్పి భారీ గజమాలతో సత్కరించారు. వాసుపల్లి గణేష్ కుమార్ అందించిన సహకా రంతో పార్టీ అధిష్టానం ఇచ్చిన ఈ పదవిని సద్వినియోగం చేసుకొని వైఎస్ఆర్సిపి పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రజల పక్షాన పోరాడు తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణంలో 42వ వార్డు అధ్యక్షుడిగా నియమితులైన బీశెట్టి ప్రసాద్ కు అభినందనలు తెలియజేస్తూ మరింత ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అరాచక పాలనకు ప్రజలు పూర్తిగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంచలనాత్మక నిర్ణయాలు, చరిత్రలో నిలిచిపోయే పథకాలు ప్రవేశపెట్టి పేదలను ఆదుకున్నారని గుర్తు చేశారు. విద్యా ఉపాధి వైద్యం కు పెద్దపీట వేస్తూ రైతు సంక్షేమానికి పెద్దన్నలా నిలిచిన జగన్మోహన్ రెడ్డి నీ మళ్లీ ప్రజలు కోరుకుంటున్నారని వాసుపల్లి తెలిపారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న ద్వంద వైఖరిని ఎండగడతామన్నారు. పథకాలు పేరుతో ప్రజలను వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇప్పటికైనా తీరు మార్చుకోకపోతే ప్రజల తగిన గుణపాఠం చెబుతారని వాసుపల్లి హెచ్చరించారు. యువత రైతు మహిళలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నింటినీ అర్హులందరికీ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దక్షిణ కార్పొరేటర్లు వార్డు అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి

- రాజకీయ పార్టీల నేతల సమక్షంలో ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన డి అర్వో వై. సత్యన్నారాయణ రావు





**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ అనకాపల్లి, జూన్ 27 :** ఈవీఎం గోదాముల వద్ద సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని జిల్లా రెవెన్యూ అధికా రి వై. సత్యన్నారాయణ రావు ఆదేశించారు. త్రైమాసిక తనిఖీలో భాగంగా గురువారం ఉద యం జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాములను అనకాపల్లి ఆర్డీవో షేక్ అయిషా, వివిధ రాజకీయ పార్టీల నేతలతో కలిసి తనిఖీ చేసిన ఆర్డీఓ అక్కడ పరిస్థితులను పరిశీలించి సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి ఉన్న సీళ్లను పరిశీలించారు. తాళాలు తీయించి గోదాముల లోపల ఉన్న ఈవిఎం లను, అగ్నిమాపక పరికరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. భద్రతా ప్రమాణాలపై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతా ప్రమాణాలు, లాగ్ బుక్ నిర్వహణ ఇతర అంశాలపై రాజకీయ పార్టీల నేతలతో ఆర్డీఓ మాట్లాడారు. పార్లమెంటు, అసెంబ్లీల వారీగా భద్రపరిచిన ఈవీఎంల స్థితిగతులను ఆర్డీఓ కు ఎన్నికల విభాగం అధికారులు ఆర్డీఓ కు వివరించారు.

ఈ కార్యకమంలో అనకాపల్లి రెవిన్యూ డివిజినల్ అధికారి షేక్ అయిష, జిల్లా అగ్నిమపాక శాఖ అధికారి ఆర్. వెంకటరమణ, జిల్లా ఎన్నికల విభాగం, సూపరింటెండెంటు ఎస్.ఎస్.వి. నాయుడు, తెలుగుదేశం, బి.జె.పి, వైసీపీ, ఆప్ పార్టీ, సి.పి.ఎం పార్టీల ప్రతినిధులు బి. శ్రీనివాసరావు, వి.రమేష్, జె.రమేష్, కె.హరినాధబాబు, ఆర్ శంకర రావు, విద్యుత్ శాఖల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగన్నాధ స్వామి రదయాత్ర



**బిమిలి, పెన్ పవర్, జూన్ 27 :**బక్కన్నపాలెం సి ఆర్ పి ఎఫ్ 234వ బేటాలియ న్ లో ఉన్న జగన్నాధ స్వామి రదయాత్ర శుక్రవారం ఉదయం చాలా ఘనంగా నిర్వహించారు. బేటాలియన్ ప్రాంతం నుండి బక్కన్నపాలెం మీదుగా పీఎంపాలెం పరిసర ప్రాంతాలలో స్వామి వారి రథాన్ని ఉత్సవంలా ఊరేగించారు. స్వామి రథయాత్ర ఊరేగింపులో పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తి పాటలకు కోలాటం బృందాలు, భజన బృందాలు నిర్వహించిన నృత్యాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా మధురవాడ కి చెందిన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కోలాటం బృందం సభ్యులు చేసిన కోలాట నృత్యం చూపరులను ఎంతగానో అక్కటుకున్నాయి. జగన్నాధ స్వామి వారి రదయాత్రలో ఆ ప్రాంత భక్తులు భారీగా పాల్గొని గీతాలాపన చేస్తూ, జై జగన్నాధ్ స్వామి అంటూ నినాదాలు చేస్తూ స్వామి రథాన్ని లాగారు. ఈ రదయాత్ర శుక్రవారం నుండి మొదలుకొని 11రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు బేటాలియన్ లో జగన్నాధ్ స్వామి దేవాలయ నిర్వాహకులు తెలిపారు. జగన్నాధ్ స్వామి వారి రథయాత్రలో స్వామి వారి సేవలో భాగంగా కోలాటం నృత్య ప్రదర్శనకు అవకాశం ఇచ్చిన 234బేటాలియన్ సభ్యులకు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కోలాటం బృందం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## గొలుగొండ పేటలో ఎంపీడీవో విచారణ....



**నాతవరం,పెన్ పవర్ (జూన్ 27):** మండలంలో గల గొలుగొండపేట లో శుక్రవారం స్థానిక మండల అభివృద్ధి అధికారి ఉషాశ్రీ స్థానిక నాయకులు పైల సూర్యనారాయణమూర్తి ఉపాధి పనుల్లో దొంగ మస్తులు వేస్తున్నారని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో ఆమె గ్రామ సచివాలయం వద్ద ఉపాధి కూలీలు,మేట్లు సమక్షంలో విచారణ చేశారు.అయితే మరో రోజు ఫీల్డ్ కు వెళ్లి స్వయంగా పరిశీలించి దొంగ మస్తార్లు వేస్తున్నది లేనిది పరిశీలిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ కొండా జి, టెక్నికల్ అసిస్టెంట్ ప్రసాద్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## విశాఖ వ్యాలీ స్కూల్లో యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ 2.0






- దేశ నిర్మాణంలో యువత పాత్ర కీలకం విశాఖ ఎం.పీ భరత్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, జూన్ 27 :**దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని విశాఖ ఎంపీ భరత్ అన్నారు. సీఐఐ యువ విభాగమైన యంగ్ ఇండియన్స్ (వైఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నాడు విశాఖ వ్యాలీ స్కూల్లో యంగ్ ఇండియన్స్ పార్లమెంట్ 2.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీ భరత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఇప్పుడు మరింత ఉందన్నారు. యువ పార్లమెంటేరియన్లను ఉత్తేజపరిచేలా తన అనుభవాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రాంతంలోని 100కిపైగా ప్రతిభావంతుల్కైన పాఠశాల విద్యార్థులు పాల్గొని, భారత పార్లమెంటరీ వ్యవస్థపై విలువైన అనుభవాన్ని పొందారు. వాస్తవిక చర్చలు, వాదనలు, శాసన ప్రక్రియల అనుకరణ ద్వారా విద్యార్థులు పార్ల మెంటు సభ్యులుగా పాల్గొని, శాసన వ్యవస్థ ఎలా పని చేస్తుందో ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు. ఈ కార్యక్రమానికి డా. శ్రావణి బెల్లం యంగ్ ఇండియన్స్ – వైజాగ్ చైర్, దీప కొడాలి కో-చైర్, సుప్రియా సురపనేని థలిర్ చైర్ నాయ కత్వం వహించారు. పలువురు యంగ్ ఇండియ న్స్ సభ్యులు విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు.

## విశాఖ ప్రజలంటే సిఎం చంద్ర బాబు కి అత్యంత ప్రేమ

- భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కామెంట్స్



**భీమిలి, పెన్ పవర్, జూన్ 27 :**విశాఖ ప్రాంతంలో ఉన్న ప్రజలంటే సిఎం చంద్ర బాబు కి అత్యంత ప్రేమ విద్యుత్ పై స్పెషల్ ఫోకస్ పెట్టాలని సిఎస్ ను కోరుతున్నా హైద్రా బాద్ లో గచ్చిబౌలి తర్వాత విశాఖ రెడీ అవ్వ నుంది భీమిలి ప్రాంతానికి టీసీఎస్, గూగుల్ ఇలా అనేక ఐటీ కంపెనీలు రానున్నాయి హౌసింగ్ పై కూడా ప్రత్యేక దృష్టి పెట్టనున్నాం భవిష్యత్తు లో యూనిట్ ఛార్జి మరింత తగ్గొచ్చు ఇలాంటి భవనం మా భీమిలి ప్రాంతంలో ఉండటం చాలా అదృష్టం సిఎస్ విజయానంద్ కామెంట్స్ భవన నిర్మాణం సమయం లోనే ప్రమాణాలతో కూడిన పద్ధతిలో నిర్మించుకుంటే విద్యుత్ ను ఆదా చేసే అవకా శం ఉంటుంది రాష్ట్రం లో 24 గంటలు నాణ్య మైన విద్యుత్ అందించాలని సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు మంత్రి గొట్టిపాటి రవికుమార్ కామెంట్స్ సుమారు 14 కోట్లతో శుక్రవారం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉంది 50 మెగా వాట్స్ తో సోలార్ కూడిన పద్ధతిలో భవన నిర్మాణం చేయడం జరిగింది దేశ వ్యాప్తంగా ఇక్కడ నుంచే సేవలు ఉపయోగపడే విధంగా కృషి చేయాలి నియోజకవర్గంలో 10 వేలు నూతన కనెక్షన్లు ఇచ్చే విధంగా కృషి చేస్తున్నాం రైతులకు పగటి వేల సోలార్ ద్వారా 9 గంటలు విద్యుత్ ఇచ్చే విధంగా ప్రణాళికలు వేస్తున్నాం ఇదే వేదిక ద్వారా 20 మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నాం ఒక్క కేసు కూడా పెండింగ్ లేకుండా యుద్ధప్రా తిపదికన కారుణ్య నియామకాలు చేపడు తున్నాం అన్ని గిరిజన ప్రాంతాల్లో 120 కోట్లతో విద్యుత్ అందించడమే లక్ష్యం యూనిట్ చార్జీ లు పెంచకుండా రానున్న రోజుల్లో తగ్గించమే సిఎం చంద్రబాబు లక్ష్యం

## అనారోగ్య మహిళకు వాసుపల్లి ఆపన్న హస్తం.

మెడికల్ ఖర్చులకు రూ. 5000 అందజేసిన గణేష్ కుమార్



**విశాఖ దక్షిణం, పెన్ పవర్,జూన్ 27. :**బ్రెయిన్ సమస్యతో బాధపడుతున్న మహిళకు మెడికల్ ఖర్చులకోసం మాజీ ఎమ్మెల్యే, పేదల ఆపద్బాంధవుడు దక్షిణ నియోజకవర్గ సమన్వ యకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం ఉదయం లక్ష్మీ టాకీస్ గానుగులవారి వీధి కి చెందిన రాచమల్లి లక్ష్మి కి సొంత నిధులతో రూ.5వేల నగదును అందించి ధైర్యం కల్పించారు. మెడికల్ కి సంబంధించి ఏ సహాయం చేయడానికి అయినా ముందుంటానని అనారోగ్య మహిళకు వాసుపల్లి గణేష్ కుమార్ ధైర్యం కల్పించారు. పేద ప్రజలకు ఉచితంగా అందవలసిన ఆరోగ్యశ్రీ నీ కూటమి ప్రభుత్వం నీరు కారుస్తుందని ఆగ్ర హం వ్యక్తం చేశారు. నాడు వైయస్సార్ పేదలకు ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందిం చాలని దేశానికి ఆదర్శప్రాయంగా ఆరోగ్య శ్రీ ని ప్రవేశ పెట్టారన్నారు. ఆయన తనయుడు ప్రజల గుండెచప్పుడును దగ్గరగా విన్న జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీనీ మరింత విస్తరించి పేదలకు అందించారని వాసుపల్లి గుర్తు చేశారు. కానీ చంద్రబాబు వెన్నుపోటు రాజకీయాలు చేసి ప్రజా వ్యవస్థను భ్రష్టు పట్టించాడని వ్యతిరేకిం చారు. విద్య వైద్యం అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వాసుపల్లి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమం, అభివృద్ధి పొందడం ప్రజా హక్కుని, అటువంటి హక్కును ఇచ్చిన భారత రాజ్యాంగాన్ని, డాక్టర్ బాబాసా హెబ్ ఆలోచన విధానాలను తుంగలో తొక్కు తున్న చంద్రబాబు, లోకేష్ విధివిధానాలు ప్రశ్నించలేని పవన్ కళ్యాణ్ కేవలం వాల్ పోస్టర్ కి మాత్రమే పరిమితమయ్యాడని దుయ్యబట్టారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చెన్న జానకిరా మ్,వార్డు అధ్యక్షులు, వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర శస్త్ర చికిత్సలు కోసం వృద్ధులు తరలింపు.





**కురుపాం, పెన్ పవర్, జూన్ -27,**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ శ్యామ్ ప్రసాద్ వారి ఆదేశాలమేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా భాస్కరరావు గారి పర్యవేక్షణ లో జిల్లాలో నిర్వహించిన ప్రత్యేక కంటి వెలుగు కార్య క్రమం లో బాగంగా గుమ్మలక్ష్మీపురం,కురుపాం మండలంలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం లలో చేసిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం ఈ రోజు కురుపాం సామజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్ప గిరి కంటి ఆసుపత్రి విజయ నగరం కి తరలించి రేపు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ గారు తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆరోగ్యమిత్రమరియు ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన ఎంపీడీవో



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 27:** శుక్రవారం మండలంలోని నడింపాలెం గ్రామంలో జరుగుతున్న ప్రత్యేకపారిశుద్ధ్య పనులను కొయ్యూరు ఎంపీడీవో జివి డి ప్రసాదరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ప్రసాదరావు మాట్లాడుతూ... ప్రస్తుతం వర్షాలు పడుతున్న నేపథ్యంలో గ్రామాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామస్తులతో మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎప్పటికప్పుడు చెత్త చెదారం లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. చెత్తను రోడ్లపై వెయ్యొద్దని ఈ సందర్భంగా సూచించారు. ఆయన వెంట ఈవోపీఆర్డి నాయుడు, పంచాయితీ కార్యదర్శి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సౌకర్యం లేని.తండాలు,చెంచు గూడేలకు

# రూ.120 కోట్లు వ్యయంతో.విద్యుత్ అందించాం






- రాష్ట్ర వ్యాప్తంగా 13 నెలల్లో 180 కారుణ్య నియామకాలు
- విద్యుత్ చార్జీలు పెంచే ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదు
- సాధారణ ఎన్నికల నాటికి విద్యుత్ ఛార్జీల తగ్గింపే లక్ష్యం
- ఉత్తమ సాంకేతికత, శిక్షణతో విద్యుత్ ప్రమా దాల తగ్గుదల
- దేశంలోనే నెంబర్ వన్ శిక్షణా కేంద్రంగా సూపర్ ఈసీబీసీ
- రాష్ట్ర వ్యాప్తంగా 13 నెలల్లో 180 కారుణ్య నియామకాలు
- విశాఖలో ఒక్క రోజే 20 మందికి నియామక పత్రాలు అందజేత
- విశాఖ సూపర్ ఈసీబీసీ శిక్షణా కేంద్రం ప్రారంభోత్సవంలో మంత్రి గొట్టిపాటి

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం , జూన్ 27 :**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయా లకు అనుగుణంగా వచ్చే ఎన్నికల నాటికి రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలను తగ్గించడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో విశాఖపట్నంలో రూ.14 కోట్ల వ్యయంతో నిర్మించిన సూపర్ ఈసీబీసీ భవనాన్ని శు క్రవారం నాడు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. కార్యక్రమ అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... విద్యుత్ ఉద్యోగుల శిక్షణ కోసం ప్రత్యేకంగా నిర్మించిన సూపర్ ఈసీబీసీ భవనం దేశంలోనే అత్యుత్తమ శిక్షణ కేంద్రంగా నిలుస్తుందని ఆకాంక్షించారు. ఈసీబీసీ నిబంధనలకు అనుగుణంగా నిర్మించిన ఈ భవనం ద్వారా సుమారు 40 శాతంపైగా విద్యుత్ ఆదా అవుతుండటం ఆదర్శప్రాయ మని కొనియాడారు. విద్యుత్ శాఖలో వివిధ ప్రమాదాలతో విధుల్లో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. ఈపీడీసీఎల్ పరిధిలోని సుమారు 20 మందికి సంస్థలో ఉద్యోగం కల్పిస్తు ఉత్తర్వులు అందజే శారు. విద్యుత్ శాఖలో ఉద్యోగులు చనిపోతే వారి కుటుంబాలు ఏళ్ల తరబడి ఉద్యోగం కోసం ఆఫీసుల చుట్టూ తిరగకుండా వీలైనంత తక్కువ రోజుల్లోనే నియామక పత్రాలు అందజే సేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా కేవలం 13 నెలల్లో సుమారు 180 మందికి నియామక పత్రాలు అందజేసిన ట్లు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇదొక ఉదాహరణ అని చెప్పారు. విద్యుత్ శాఖలో విధినిర్వహణలో లైన్ మెన్ లు వంటి కింద స్థాయి సిబ్బంది ప్రమాదాల్లో ప్రాణా లు కోల్పోతుండటం బాధాకరమని మంత్రి గొట్టిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాల్లో మరణించిన వారికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన 75 సంవత్స రాలు దాటిన తరువాత కూడా ఇంత వరకు విద్యుత్ సౌకర్యం లేని.తండాలు,చెంచు గూడేల కు రూ.120 కోట్లు వ్యయంతో.విద్యుత్ అందిం చినట్లు వివరించారు. అదే విధంగా విద్యుత్ స్తంభాలు, లైన్లు వేయలేని టైగర్ రిజర్వ్ ప్రాం తాల్లోని నివాసితులకు కూడా సోలర్ ప్యానెల్స్, బ్యాటరీ స్టోరేజ్ పద్ధతులలో నిరంతర విద్యుత్ ను అందిస్తున్నామని, ఇది కూటమి ప్రభుత్వం తో పాటు రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని అన్నారు.విద్యుత్ శాఖకు సంబంధించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులూ లేకుండా అనేక చర్యలు చేపడుతున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. 24 గంటలూ నాణ్యమైన గ్రీన్ ఎనర్జీని ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించే లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 20 లక్షల సోలార్ విద్యుత్ కనెక్ష న్లను ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నట్లు మంత్రి వివరించారు. ప్రతి నియోజకవర్గంలోనూ కనీసం 10 వేల సోలార్ విద్యుత్ కనెక్షన్లు ఇచ్చేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. సోలార్ కనెక్షన్ల ను వేగవంతం చేసే క్రమంలో ఎదురయ్యే ఇబ్బం దులను అధిగమించేందుకు స్థానిక సోలార్ తయారీదారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. అదే విధంగా పీఎం కుసుమ్ పథకంలో భాగం గా.వచ్చే వ్యవసాయ సీజన్ నాటికి.రైతులకు పగటి పూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దీనితో పాటు రాష్ట్రంలోని మూడు లక్షల వ్యవసాయ పంపు సెట్లకు సోలార్ కనెక్షన్లను అనుసంధానిం చే ప్రక్రియ వేగవంతం చేసినట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు.ఈ సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్ మాట్లా డుతూ, ఈ సూపర్ ఈసీబీసి భవనం ఇంధన సామర్థ్య నిర్మాణానికి ప్రతీకగా నిలిచే విధంగా ఉండటమే కాకుండా, ఈసిబీసి ప్రమాణాలను ప్రజలలో, సమాజంలో చైతన్యం కలిగించే ప్రత్యక్ష నమూనాగా పనిచేస్తుందని చెప్పారు. లైన్మెన్ నుండి చీఫ్ ఇంజినీర్ల వరకు శిక్షణ ఇచ్చే విధంగా నిర్మించబడిన ఈ కేంద్రంలో స్కాడా , ఆర్ఎంయూ , ట్రాన్స్ఫార్మర్, మీటర్ టెస్టింగ్ ల్యాబ్‌లతో పాటు కొత్తగా నియమించబడిన ఉద్యోగులకు ఇండక్షన్ శిక్షణ కూడా ఇస్తారని తెలిపారు. ఈ కేంద్రాన్ని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిపేలా, ప్రభావవంతంగా ఉపయోగపడేలా ఒక గవర్నింగ్ బాడీ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ఆయన తెలిపారు.

విద్యుత్ మంత్రి, ముఖ్యమంత్రి మార్గదర్శకాల్లో, రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా కల్పించేందుకు కట్టుబడి ఉందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ 13,000 మెగావాట్లకు చేరినప్పటికీ, రోజుకు 254 మిలియన్ యూనిట్ల సరఫరా చేసి డిమాండ్‌ను విజయవంతంగా తీర్చామన్నారు. కుసుం పథకం కింద 3 లక్షల వ్యవసాయ సౌర పంపుల కనెక్షన్లను కల్పించేందుకు చర్యలు తీసుకుంటు న్నట్లు తెలిపారు. అలాగే, 20 లక్షల ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు ఉచితంగా సౌర రూఫ్‌టాప్ ఏర్పాటుచేస్తామని , బీసీలకు అదనంగా రూ. 20,000 సబ్సిడీ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10,000 సౌర రూఫ్‌టాప్ కనెక్షన్లు లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు.మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఏపీఈపీడీసిఎల్ పరిధిలోని విశాఖపట్నం జిల్లాలో విద్యుత్ పిల్ఫరేజ్ అత్యల్పంగా ఉందని తెలిపారు. నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో నాణ్యమైన విద్యుత్ అవసరమని చెప్పారు.ఎంపీ ఎం. భరత్ రూఫ్ టాప్ సోలార్ అమలును వేగవం తం చేయాలని కోరుతూ, సూపర్ ఈసిబీసి భవనాన్ని విజయవంతంగా నిర్మించిన ఈపీడీ సిఎల్ను అభినందించారు.ఎంఎల్సీ వీ. చిరం జీవిరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో ప్రారంభమైన విద్యుత్ రంగ సంస్కరణలను గుర్తు చేస్తూ, జన్ మన్ పథకం అమలు, విద్యుత్ పంపిణీ నష్టాలను తగ్గించడం లో ఏపీఈపీడీసిఎల్ చేసిన కృషిని ప్రశంసించారు.ఏపీఈపీడీసిఎల్ సిఎండీ ఐ. పృథ్వీ తేజ్ మాట్లాడుతూ, సంస్థ ఏటీ%డ%సి నష్టాలను 10.1% నుండి 7.5%కి, పంపిణీ నష్టాలను 6.5% నుండి 5.8%కి తగ్గించగలిగిం దని తెలిపారు. 5.54 లక్షల ఫిర్యాదుల్లో 97% ఫిర్యాదులను పరిష్కరించామని, సంస్థ వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించేందుకు కృషి చేస్తోందన్నారు. పీఎం కుసుమ్ పథకం కింద 220 మెగావాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ల టెండరింగ్ తుది దశలో ఉందని తెలిపారు. విశాఖపట్నంలో పీ ఎం సూర్య ఘర్ పథకం కింద ఇప్పటికే 2,000 సౌర రూఫ్‌టాప్ వ్యవస్థలు అమలైనట్లు తెలిపారు. ఆర్డీఎస్ఎస్ కింద ఫీడర్ సెగ్రిగేషన్, అండర్‌గ్రౌండ్ కేబ్లింగ్ పనులు జరుగుతున్నాయని, ఖరారైన 34 సబ్ స్టేషన్లలో 18 సబ్ స్టేషన్లు ఇప్పటికే ప్రారంభించినట్లు చెప్పారు. జన్ మన్ పథకం కింద గిరిజన తండాలులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు కల్పిస్తున్నామని తెలిపారు ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవి కుమార్, సీఎస్ విజయానంద్, సీఎండీ పృథ్వీతేజ ఇమ్మడి పెద వాల్తేరు లో ఏర్పాటు చేసిన స్కాడా భవనాన్ని, విశాఖ గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్‌స్టేషన్‌ను సందర్శించి మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్, ఏపీఈపీడీసిఎల్ డైరెక్టర్లు, సీనియర్ అధికారులు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# చరిత్రలో నిలిచిపోయేలా పాలన చేయండి





**-మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి స్పీకర్ సూచన**

**నర్సీపట్నం, పెన్ పవర్ (జూలై 27) :**నర్సీపట్నం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం శుక్రవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. పెదబొడ్డేపల్లి మార్కెట్ యార్డ్ ఆవరణలో జరిగిన ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, డిసిసిబి చైర్మన్ కోన తాతారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కమిటీ అధ్యక్షుడిగా గవిరెడ్డి వెంకటరమణ, వైస్ చైర్మన్‌గా కన్నయ్యనాయుడు ప్రమాణం చేశారు. అనంతరం మొత్తం 13 మంది డైరెక్టర్లు కూడా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ చరిత్రలో నిలిచిపోయేలా పాలన చేయాలని నూతన కమిటీకి దిశా నిర్దేశం చేశారు. మార్కెట్ యార్డును అభివృద్ధి పథంలో నడిపించేందుకు పాలకవర్గం అధికారులతో సమన్వయం చేసుకుని పని చేయాలని సూచించారు. ప్రతి సమావేశానికి కమిటీ సభ్యులు తప్పకుండా హాజరుకావాలని అన్నారు. మార్కెట్ యార్డును పరిశు భ్రంగా ఉంచడంతో పాటు, అక్కడి భవనాలకు రంగులు వేసి అందంగా తీర్చిదిద్దాలన్నారు. రెండు నెలల్లో భూసార పరీక్షా కేంద్రం పూర్తిస్థాయిలో పని చేయాలని అధికారులను ఆదేశించారు. రైతుల అవసరాల నిమిత్తం కోల్డ్ స్టోరేజ్, రైతుబజార్, కళ్యాణ మండపం నిర్మాణానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. కమిటీ స్థలంలో షాపుల నిర్మాణాన్ని చేపట్టాలని, మార్కెట్ యార్డ్ ఆదాయాన్ని పెంచుకుంటూ రైతులకు ప్రయోజనాలు కల్పించాలన్నారు. మార్కెట్ యార్డ్ ఆధీనంలో ఏర్పాటుచేసిన చెక్‌పోస్టుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, తద్వారా అనధికారక వసూళ్లను నియంత్రించాలని సూచించారు. రైతులు రుణాలు తీసుకునే సమయంలో బీమా చేయించుకోవడం తప్పనిసరి కాబట్టి, పంటల బీమా లాంటి విషయాలపై అవగాహన కల్పించాలని అన్నారు. రైతులకు ఉపయోగపడే నూతన యంత్రాలను ప్రదర్శించేందుకు ప్రదర్శనశాలను నర్సీపట్నం మార్కెట్‌లో ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అవి కొనుగోలు చేసిన రైతులకు బ్యాంకుల ద్వారా లోన్లు, ప్రభుత్వం నుండి సబ్సిడీలు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. డిసిసిబి చైర్మన్ కోన తాతారావు మాట్లాడుతూ, గత ఐదేళ్లలో మార్కెట్ యార్డును పూర్తిగా నిర్లక్ష్యం చేయడమే కాకుండా, అప్పులు కూడా తమ అనుచరులకే మంజూరు చేశారని విమర్శించారు. నూతన పాలకవర్గం మాత్రం రైతులకు అవసరమైన రుణాలు, వ్యవసాయ మిషన్ల కొరకు అవసరమైన ఆర్థిక సహాయం అందించేందుకు తమ బ్యాంకు సహకరిస్తుందని అన్నారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ మాట్లాడుతూ తన పదవీకాలంలో మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తానని, తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ సతీమణి కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాశినాయుడు, జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, జడ్పీటీసీ సుకల రమణమ్మ, తాండవ చైర్మన్ కరక సత్యనారాయణ, వ్యవసాయ శాఖ ఏడి శ్రీదేవి, ఆర్డీఓ వివి రమణ, తహసిల్దార్ రామారావు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# క్యాజు ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించిన మంత్రులు





**కురుపాం / పార్వతీపురం,పెన్ పవర్, జూన్ 27 :**
పార్వతీపురం మార్కెట్ యార్డ్ లో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన క్యాజు ప్రాసెసింగ్ యూనిట్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు, రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి గుమ్మిడి సంధ్యా రాణి తనిఖీ చేశారు. శుక్రవారం జిల్లా పర్యటనకు విచ్చేసిన ఇన్చార్జి మంత్రి జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన క్యాజు ప్రాసెసింగ్ యూనిట్ను తనిఖీ చేశారు. అచ్చట జరుగుతున్న ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. రూ .74 లక్షలతో ఏర్పాటు చేసిన యూనిట్ను మహిళా సంఘాలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు కురుపాం శాసన సభ్యులు తోయక జగదీశ్వరి, పార్వతీపురం శాసన సభ్యులు బోనెల విజయ చంద్ర, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పార్వతీపురం సబ్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్య అతిథిగాకొణతాల





**అనకాపల్లి, పెనపవర్, రూరల్,జూన్ 27:** కోడూరు గ్రామం లో జరిగిన ఇరవై ఐదవ ఆయుర్వేద, యోగ శిక్షణా సప్తాహం సమారోపోత్సవానికి ముఖ్య అతిథిగా అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేశారు.

ప్రతి నెలా ఆరోగ్యధాత్రి ఆయుర్వేద ఆశ్రమ ప్రాంగణములో ఉచితముగా ఆవాసము, భోజన సౌకర్యములతో అతి ప్రాచీనమైన యోగ విద్యను ఆయుర్వేద ఆరోగ్య సూత్రాలను సంస్కృతమునూ నేర్పే ఆవాస ఆరోగ్య శిబిరం ఈ నెల 21నుండి 27 వరకు జరిగింది. ఇది ఇరవై ఐదవ ఉచిత ఆరోగ్య వర్గం గాబట్టి రజతోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కొణతాల రామకృష్ణ వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన సాధకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయుర్వేద జీవన విధానము పాటించడం ద్వారా యోగ సాధన ద్వారా స్వస్థ సమాజ నిర్మాణం చేసే ఈ ప్రయత్నం ఎంతో ప్రశంసనీయం అని అన్నారు.

ఆజీవనం అత్యంత ఉత్కృష్ట మైన హఠయోగ సాధన చేసిన యోగాచార్యులు శ్రీ రామ లింగ వెంకట సత్యనారాయణ గారిచే అతి ప్రాచీన మైన అష్టాంగ యోగ సాధన, మరియు ఆయుర్వేద జీవన విధానాన్ని అందరికీ అందించి ఆరోగ్య వంతమైన సమాజ నిర్మాణము ధ్యేయంగా ఉద్యమించిన వైద్య సుందర రాజ పెరుమాళ్ చే నిర్వహించ బడే ఆయుర్వేద శిక్షణా సప్తాహం సమాజానికి ఎంతో అవసరం అని అన్నారు.

ఈ స్వస్థ జీవన విధానమును మన విద్యా వ్యవస్థ లోకి తీసుకు రావడం ద్వారా రేపటి తరాలను దృఢ శరీరము, స్థిర మానసము కలిగిన చైతన్య వంతులను గా చేయాలని, దానికి ప్రభుత్వ పరంగా తమ వంతు కృషి చేస్తామని మాటిచ్చారు.

అతి ప్రమాదకరమైన ఎడ్రినోకోమా స్టేజ్ 3 లో ఆయుర్వేద చికిత్స యోగ సాధన ద్వారా వరలక్ష్మిపూర్తిగా తగ్గించుకున్నారు. ఆరోగ్యధాత్రి ఆయుర్వేద పరిశోధనా సంస్థ డైరెక్టర్ డా సుందర్ రాజ్ పెరుమాళ్ ను కొనియాడారు.

ఆరు నెలలు గర్భవతి గా ఉన్న కనక శ్రీ శ్రద్ధ పట్టుదలతో ఆయుర్వేద యోగ సాధన చేస్తూ సంతానం కొరకు ఈ సప్తాహం లో నేర్చుకున్న జ్ఞానం ద్వారా చేస్తున్న ప్రయత్నం అందరూ తల్లులకు ఆదర్శం అన్నారు.

వారు దత్తత తీసుకున్న గ్రామాలలో కూడా ఆయుర్వేద యోగ జీవన విధానాన్ని అందరికీ అందించే ప్రయత్నం చేస్తానని అన్నారు.

నగరాల్లో ఆసుపత్రులు నిర్మించి డబ్బులు సంపాదించే అవకాశం ఉన్నా గ్రామంలో ఇంత పెద్ద ఆసుపత్రి నిర్మించి ఉచితంగా సేవ చేయడం అద్భుతం అని అత్యంత అవసరమని డా సుందర్ రాజ్ పెరుమాళ్ ని కొనియాడారు.

మరిన్ని గొప్ప సేవలు అందజేయాలని దానికి పూర్తి సహకారం అందిస్తామని కొణతాల రామకృష్ణ వాగ్దానం చేశారు.

యువత కు ఉపాధి కల్పించే మూడు నెలల ఉచిత పంచకర్మ శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్స్ అందించారు.

డా సుందర్ రాజ్ పెరుమాళ్ మాట్లాడుతూ స్వస్థ సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఉద్యమ స్ఫూర్తి తో ప్రతి నెలా ఈ ఆరోగ్య వర్గములు నిరంతరాయంగా జరుపుతున్నామని, ఏ వైద్యం అవసరం లేకుండా కేవలం ఆయుర్వేద దినచర్య, యోగ సాధన ద్వారా ఎంతోమంది దీర్ఘ కాలిక రోగాలనుండి విముక్తులై వారే కార్యకర్తలుగా ఈ ఉద్యమాన్ని ముందుకు నడుపుతున్నారని తెలిపారు.

# రెండు బైకులు ఢీ - ఉపాధ్యాయుడు అక్కడికక్కడే మృతి





**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 27:** ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో మండలంలోని నడింపాలెం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పీవీ కృష్ణమూర్తి (49) సంఘటన స్థలంలోనే మృతి చెందాడు. వివరాలిలాన్నాయి. స్వతహాగా చింతపల్లి మండలం, తాజంగి గ్రామానికి చెందిన పీవి కృష్ణమూర్తి నర్సీపట్నం దరి లక్ష్మీపురంలో నివాసమేర్పర చుకున్నాడు. ఇటీవలే మండలంలోని నడింపాలెం ఆశ్రమ పాఠశాలకు బదిలీపై వచ్చారు. ఇందులో భాగంగా శుక్రవారం ఉదయం లక్ష్మీపురం నుండి బైకుపై బయలుదేరి నడింపాలెం పాఠశాలకు విధులకు వెళుతుండగా, అదే సమయంలో గొలుగొండ మండలం చోద్యం గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు బైకుపై ఎదురుగా వస్తున్న సమయంలో లింగంపేట దరి చీడికాడ జంక్షన్ వద్ద రెండు బైకులు ఢీ కొట్టి ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి రోడ్డుపై తూలిపోయి, తల రోడ్డుకు బలంగా తగలడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ యువకులు మాత్రం స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ విషయమై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఉపాధ్యాయుడు కృష్ణమూర్తి మృతితో అతని కుటుంబంలోనూ, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది లోను తీవ్ర విషాదం నెలకొంది.

# ఐదుగురి జీవితాల ప్రాణదాత పరశురాం





- ఐదుగురు కుటుంబాలలో వెలుగులు నింపిన యువకుడు
- సత్ఫలితాలిస్తున్న అవయవ దాన అవగాహన కార్యక్రమాలు: విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు
- పెయింటింగ్ వేస్తూ జారిపడిన 22 ఏళ్ల పరుశురాం లివర్ కిడ్నీ కళ్ళు అవయవ దానం
- పరుశురాం పార్థీవ దేహానికి ఘన వీడ్కోలు పలికిన విమ్స్ వైద్యులు సిబ్బంది

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్ విశాఖపట్నం జూన్ 27:** కులవృత్తిని వద్దు అనుకున్నాడు.. తన సోదరుడు చేసే పని చూసి తాను కూడా అదే పనికి వెళ్లడం ప్రారంభించాడు. ఎంతో ఇష్టంగా చేస్తున్న పని అతని పాలిట యమపాశంలా తయారయ్యింది. అనుకోని ప్రమాదంలో ఆ కుటుంబానికి ఆ యువకుడు దూరమయ్యాడు. ఇప్పుడిప్పుడే కుటుంబానికి అండగా నిలుస్తున్న కుమారుడిని కోల్పోయిన పుట్టెడు దుఃఖంలో కూడా ఆ కుటుంబం మంచమనసు ఉన్న కుటుంబం అని నిరూపించింది.. కుమారుడి అవయవాలను దానం చేసి మరో ఐదు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపారు. బ్రెయిన్ డెడ్ అయిన తమ కుమారుడి రెండు కిడ్నీలు, లివర్, రెండు కళ్లను దానం చేసి అందరి చేత అభినందనలు పొందుతున్నారు..

విశాఖ జిల్లా భీమిలికి చెందిన మత్స్యకారు కుటుంబమైన ఎన్ ధనరాజు లక్ష్మీ దంపతులకు ఇద్దరు పిల్లలు అందులో చిన్నవాడైన పరుశురాం (22). తన ఇష్టంగా ఎంచుకున్న వృత్తి పెయింటింగ్ కోసం బుధవారం గాయత్రి హాస్పిటల్ వెనకవైపు ఉన్న ఒక అపార్ట్మెంట్ లో పెయింటింగ్ వేయడానికి మరో వ్యక్తితో కలిసి వెళ్లాడు. పరుశురాం రెండో అంతస్తు బాల్కనీలో డ్రం పై నిలుచొని పెయింటింగ్ వేస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడిపోయాడు. దీనితో మరో వ్యక్తి పరుశరాం ను దగ్గర లో ఉన్న ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరుశురాం ఆరోగ్య పరిస్థితిలో ఎటువంటి మార్పు కనిపించకపోవడంతో గురువారం సాయంత్రం విమ్స్ ఆస్పత్రికి తరలించారు.. విమ్స్ వైద్యులు పరుశురాం కోరుకునేందుకు చాలా శ్రమించినప్పటికీ ఫలితం రాలేదు. దీనితో బ్రెయిన్ డెడ్ అయినట్లుగా వైద్య బృందం ప్రకటించింది. ఇదే విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో వారు అవయవాలు దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ విషయాన్ని వైద్య బృందం జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ కె రాంబాబు దృష్టికి తీసుకుని వెళ్ళగా ఆయన అవయవాలు స్వీకరించేందుకుఅనుమతులు మంజూరు చేశారు. యువకుడి శరీరంలోని అవయవాలు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకున్నారు. పరశురాం నుంచి శుక్రవారం ఉదయం రెండు కిడ్నీలు, లివర్, రెండు కళ్లను స్వీకరించి జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం వేరు వేరు ఆసుపత్రికి తరలించారు..

**అవయవ దానం పై కుటుంబానికి అవగాహన..**

గతంలో ఎన్నడు లేని విధంగా గడిచిన నాలుగేళ్లగా రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ఆ కుటుంబానికి అవయవ దానం పై అవగాహన కలిగింది.. అంతేకాకుండా పరశురాం కు చెందిన బంధువులు కొంతమంది ఆరోగ్య శాఖలో దిగువ స్థాయి ఉద్యోగులుగా పనిచేయడంతో అవయవ దానం చేసేందుకు ఆసక్తి చూపించారు. అతి చిన్న వయసు అయినప్పటికీ అవయవాలను దానం చేసేందుకు ముందుకు రావడం పట్ల అందరూ ఆ కుటుంబాన్ని బంధువులను అభినందిస్తున్నారు..

**వీడ్కోలు పలికిన విమ్స్ సిబ్బంది**

పరుశురాం పార్థీవ దేహానికి విమ్స్ ఆసుపత్రి వైద్యులు ,సిబ్బంది ఘన వీడ్కోలు పలికారు. ముందుగా జీవన్ దాన్ కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు పరుశురాం పార్థీవ దేహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వైద్యులు ,సిబ్బంది పార్ధవ దేహం పై పూల వర్షం కురిపించి పరశురామ్ అమర్ రహే అంటూ ఘన వీడ్కోలు పలికారు.

**పరుశురాం తల్లిదండ్రులకు సత్కారం**

పుట్టెడు దుఃఖంలో కూడా కుమారుడి అవయవాలను దానం చేసిన పరుశురాం తల్లిదండ్రులకు విమ్స్ ఆస్పత్రి సమావేశ మందిరంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంతక్రియల నిమిత్తం 10,000 రూపాయలను జీవన్ దాన్ కోఆర్డినేటర్, విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తల్లిదండ్రులకు అందజేశారు.

**మా బాబు ఎలాగూ లేడు..**

– ధనరాజు, లక్ష్మి – పరుశురాం తల్లిదండ్రులు

మా బాబు ఎలాగూ మాకు లేకుండా పోయాడు కనీసం తన అవయవాలైన వేరే వాళ్ళకి ఉపయోగపడితే తన ఆత్మ శాంతిస్తుంది. చనిపోయిన తర్వాత అవయవాలతో పాటు శరీరాన్ని అంతక్రియలు జరిపించటం ద్వారా పనిచేసే అవయవాలు వృథాగా బూడిదైపోతాయి. మా బాబు అవయవాల ద్వారా ఐదు కుటుంబాలు సంతోషంగా ఉంటాయి అని ఆలోచిస్తేనే ఇంత దుఃఖంలో కూడా మాకు ఎంతో ఆనందంగా ఉంది.

**పరుశురాం తల్లిదండ్రుల చర్యలు అభినందనీయం**

**–డాక్టర్ కే రాంబాబు, జీవన్ దాన్ రాష్ట్ర కోఆర్డినేటర్**

చేతికి అందుతున్న కుమారుడు అకాల మరణం చెంది పుట్టెడు దుఃఖంలో కూడా పరుశురాం కుటుంబం మరో ఐదు కుటుంబాల సంతోషం కోసం ఆలోచించడం అభినందనీయం. వారికి వారే ముందుకు వచ్చి అవయవ దానం చేయాలనుకోవడం ఆదర్శనీయం. పరుశురాం తల్లిదండ్రులు చదువు లేకపోయినా మంచి మనసు ఉందని అవయవ దానం చేయడం ద్వారా అందరికీ నిరూపించారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి కుటుంబ సభ్యులందరూ పరుశురాం కుటుంబ సభ్యుల లాగా ఆలోచిస్తే అవయవాల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాల జీవితాల్లో కొత్త వెలుగులు నింపేందుకు అవకాశం ఉంటుంది. పరుశురాం కుటుంబంలో లాగా అందరూ అపోహలు వీడి అవయవ దానానికి ముందుకు రావాలి..

# ప్రజల కోసం మెరుగైన, దీర్ఘకాలిక జీవనాన్ని అందించేందుకు కృషి



BLOOMBERG PHILANTHROPIES
GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION INDIA
2025 MAYORS CHALLENGE FINALIST



- గ్లోబల్ వేదికపై మెరిసిన విశాఖపట్నం
- బ్లూమ్‌బెర్గ్ మేయర్స్ ఛాలెంజ్ 2025 ఫైనలిస్ట్ గా విశాఖపట్నం ఎంపిక.
- విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు. జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 27 :**ప్రపంచంలోని 99 దేశాలకు చెందిన 630 నగరా ల నుండి ఎంపికైన 50 అంతర్జాతీయ ఫైనలిస్ట్ నగరాలలో విశాఖపట్నం ఒకటి. కమ్యూనిటీ ఆధారిత వాతావరణ మార్పులకు తట్టుకునే వినూత్న పరిష్కారాలను ప్రోత్సహించేందుకు నిపుణుల మద్దతును పొందనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా నగరంలోని అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థను ప్రజల భాగస్వామ్యంతో కూడిన తక్షణ వాతావరణ ముప్పు మోడల్‌గా మార్చే లక్ష్యం.విశాఖ నగరం, బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రోపీస్ నిర్వహిస్తున్న ప్రతిష్టాత్మక మేయర్స్ ఛాలెంజ్ 2025 లో ప్రపంచవ్యాప్తంగా ఎంపికైన 50 నగరాలలో ఒకటిగా నిలిచిందని విశాఖపట్నం మేయర్ పీలా శ్రీనివాసరావు మరియు జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా నగరాల వినూత్న ఆలోచనల ను ప్రోత్సహించేందుకు ఈ 6 వ ఎడిషన్ నిర్వ హించబడిందని మొత్తం 99 దేశాలకు చెందిన 630 నగరాలు ఈ పోటీలో పాల్గొనగా, వాటిలో 33 దేశాలకు చెందిన 50 నగరాలు మాత్రమే ఫైనలిస్టులుగా ఎంపికయ్యాయి. వీటి జనాభా 8 కోట్ల మందికి పైగా విశాఖపట్నం నగరానికి కమ్యూనిటీ ఆధారిత వాతావరణ భద్రతను బలోపేతం చేసే వినూత్న ఆలోచనకు సీడ్ ఫండింగ్‌గా 50,000 డాలర్లు, అలాగే నిపుణుల సహాయం లభించనుందన్నాని వారు తెలిపారు.

గ్రేటర్ విశాఖపట్నం మునిసిపల్ కార్పొరేషన్ అభివృద్ధి చేస్తున్న "ప్రజాముఖి – అర్బన్ లివింగ్ ల్యాబ్ " ప్రజల భాగస్వామ్యంతో సృష్టించబడ్డ ఒక మోడల్ గా ఇది వర్షాలు, తుపాన్లు, అధిక ఉష్ణోగ్రతల వంటివి వంటి వాతావరణ ప్రమాదా లను ఎదుర్కొనేలా రూపుదిద్దుకుం టోందన్నా రు.స్థానికతపై దృష్టి సారించి, కమ్యూనిటీ ఆధా రిత ముప్పు మ్యాపింగ్, తక్షణ డేటా సేకరణ, ముందస్తు హెచ్చరికల వ్యవస్థల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జూలై 2025లో %+ఎవీజ% ఆలోచనా బృందం బ్లూమ్‌బెర్గ్ ఫిలాం త్రోపీస్ నిర్వహించే ఐడియాస్ క్యాంప్‌లో పాల్గొం టుందని, చివరి దశలోని 25 నగరాలకు ఒక్కొ క్కటికి 1 మిలియన్ డాలర్లు గల అవార్డులు జనవరి 2026లో ప్రకటించబడతాయన్నారని తెలిపారు.మేయర్ పీల శ్రీనివాసరావు మాట్లా డుతూ:ఈ గుర్తింపు మా నగరాన్ని వాతావరణ భద్రత కలిగిన, సమవేశత్మక నగరంగా తీర్చిది ద్దేందుకు మా కట్టుబాటును మరింత బలపరు స్తుందని, ప్రజాముఖి %–% అర్బన్ లివింగ్ ల్యాబ్ ద్వారా మేము ప్రజల భాగస్వామ్యంతో ప్రాణా లు, జీవనోపాధులను రక్షించే పరిష్కారాలను సమిష్టిగా సృష్టించుకుంటున్నామన్నారు. ఇది కేవలం సాంకేతికతపై ఆధారపడినది కాదని, ఇది విశ్వాసం, సహకారం, స్థానిక స్ఫూర్తిపై ఆధారపడినదని, బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రోపీస్ సంస్థకు ఈ అద్భుతమైన అవకాశానికి కృతజ్ఞత లు తెలిపారు.జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ:ఈ కార్యక్రమం వాతావరణ భద్రతకు కేంద్ర బిందువుగా ప్రజలను నిలబెడు తుంది. కమ్యూనిటీతో కలిసి ఆలోచనలను అమలు చేయడం ద్వారా బుద్ధిమంతమైన, స్పందనాత్మక పాలనను నిర్మిస్తున్నామన్నారు. ఈ మోడల్ విశాఖపట్నం మాత్రమే కాకుండా, దేశంలోని ఇతర నగరాలకు మరియు ప్రపంచానికి కూడా ప్రేరణనిస్తుందన్నారు. విశాఖపట్నం యొక్క ఈ ఆలోచన దారిద్ర్యత, సాధ్యత మరియు ఇతర నగరాలకు ప్రేరణనివ్వగల సామర్థ్యం కారణంగా ఎంపిక చేయబడిందని కమీషనరు తెలిపారు. బ్లూమ్‌బె ర్గ్ ఫిలాంత్రోపీస్ గురించి బ్లూమ్‌బెర్గ్ ఫిలాంత్రోపీ స్ 150 దేశాలలోని 700 నగరాలలో పెట్టుబడు లు పెట్టి ఎక్కువమంది ప్రజల కోసం మెరుగైన, దీర్ఘకాలిక జీవనాన్ని అందించేందుకు కృషి చేస్తోంది. ఈ సంస్థ కళలు, విద్య, పర్యావరణం, ప్రభుత్వ వినూత్నత, ప్రజారోగ్యం అనే ఐదు ముఖ్య రంగాలలో శాశ్వత మార్పు కోసం పనిచేస్తోంది.

# రియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో 30న జర్నలిస్ట్ ఆహ్వానపు క్రికెట్ పోటీలు



**పరవాడ(పెన్ పవర్) :జూన్ 27:**పరవాడ లో ఈ నెల 30 వ తేదీ న రియా ఫౌండేషన్, పరవాడ జర్నలిస్టు స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రియా ఫౌండేష 5వ వార్షికోత్సవం సందర్భంగా జర్నలిస్ట్ ఆహ్వానపు క్రికెట్ మ్యాచ్ లు నిర్వహిస్తున్నట్లు రియా ఫౌండేషన్ ఛైర్మెన్ డా "ఎండి రాజు శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తేలిపారు. నిత్యం పని ఒత్తుళ్లతో సతమాతమవుతున్న విలేకర్లకు ఆటవిడుపుగా ఉంటుందని జర్నలిస్టలలో క్రీడా స్ఫూర్తి నింపడం కోసం టోర్నమెంట్ ను విశాఖ ఫార్మాసిటీ క్రీడామైదానంలో నిర్వహిస్తున్నట్లు తేలిపారు. ఈ టోర్నమెంట్ లో జర్నలిస్ట్ క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని క్రికెట్ టోర్నమెంట్ విజయానికి కృషి చేయాలని కోరారు.

## కృష్ణమూర్తి కుటుంబాన్ని పరామర్శించిన ఎం.వి.వి



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 27:** రోడ్డుప్రమాదంలో మృతి చెందిన పాంగి కృష్ణమూర్తి కుటుంబ సభ్యులకు పరామర్శ టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ జిసిసి చైర్మన్ ఎం వి.వి ప్రసాద్. గోల్కొండ మండలం రామచంద్రపురం జంక్షన్ లో ఎదురెదురుగా బైక్ యాక్సిడెంట్ లో మరణించిన కృష్ణమూర్తి మాస్టర్ చనిపోవడం చాలా బాధాకరం ఆమె భార్య నాగమణి, పెద్ద కుమార్త ప్రణీత, రమాదేవి, నరేంద్ర ను పరామర్శి వారిని ఓదార్చారు . ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జడ్పిటిసి సకల రమణమ్మ , అల్లూరి సీతారామరాజు జిల్లా బిజెపి గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రీమల చంద్రరావు, కుటుంబ సభ్యులు గిరిజన ఉద్యోగ సంఘాలు, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు కి అండగా ఇంటక్ నాయకులు గా చేసిన సేవలు అభినందనీయం





**గాజువాక:పెన్ పవర్,జూన్ 27:**ఉక్కు కర్మాగారం లో మూడున్నర దశబ్దాలుగా విధులు నిర్వహించి ఇంటక్ ట్రేడ్ యూనియన్ నాయకులు గా యూనియన్ కోసం మరియు కార్మికులు కోసం పేదిరెడ్ల హరనాథ్ చేసి కృషి అభినందనీయమని ట్రాఫిక్ డిపార్ట్మెంట్ ఇంటక్ నాయకులు అన్నారు. శుక్రవారం ట్రాఫిక్ డిపార్ట్మెంట్ లో ఆయన్ని ఘనంగా సత్కరించారు. ముందు గా దుస్సాలువ తో సన్మానించి మెమంటో అందజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎల్లప్పుడూ కార్మికులు కి ఎటువంటి కష్టం వచ్చిన ముందు ఉండి పరిష్కరించేవారని, ట్రేడ్ యూనియన్ నాయకులు గా ఇంటక్ లో కీలక సభ్యులు గా వ్యవహారించి యూనియన్ గుర్తింపు లో తన వంతు కృషి చేసారని అన్నారు. అందరితో స్నేహాభావం తో ఉంటూ పని లో నిబద్ధతకి నెహ్రూ అవార్డు కూడా పొందరిని అన్నారు. ఈ కార్యక్రమం లో ఇంటక్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, ఎన్.త్రిమూర్తులు, ఎన్. ఎస్. రెడ్డి,కారు రమణ, మహాలక్ష్మి నాయుడు, ఎస్. శ్రీను, జె. రామక్రిష్ణ, యూనియన్ నాయకులు, స్నేహితులు, డిపార్ట్మెంట్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కిలగాడ గ్రామ సచివాలయ పరిధిలో పారిశుద్ధ్య పనులు

- ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- మండల ఇన్చార్జి ఎంపీడీవో వి సూర్యనారాయణమూర్తి.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 27.**మండలంలో గల కిలగాడ గ్రామ సచివాలయ పరిధిలోగల గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టినట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్ కమీషనర్ మరియు రూరల్ డెవలప్మెంట్ విజయవాడ ముఖ్యకార్య నిర్వహణ అధికారి, ఉమ్మడి జిల్లా ప్రజాపరిషత్ విశాఖపట్నం వారి సంయుక్త ఆదేశాలతో మండలంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే శుక్రవారం కిలగాడ గ్రామ సచివాలయ పరిధిలోగల గ్రామ ప్రధాన రహదారులలో పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించమన్నారు. మండలంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలు తమ గృహాల చుట్టు ప్రక్కల పారిశుద్ధ్య పనులు మెరుగు పరిచేందుకు పలు సూచనలు సలహాలు అందించమన్నారు. కిలగాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను పరిశీలన చేశామన్నారు. పాఠశాల వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అప్పుడే అంటు వ్యాధులు, మలేరియా జ్వరాలు ప్రబలకుండా ఉండే అవకాశం ఉంటుందని విద్యార్థులకు సూచించమన్నారు. ప్రతి ఒక్కరు గృహాల చుట్టుప్రక్కల చెత్త చెదరాలు ఉంచుకోకుండా నీటి నిలువలు ఉండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కాచీ చల్లార్చిన నీటిని మాత్రమే ప్రతి ఒక్కరు త్రాగలన్నారు. అంతకుముందు ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమం చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కిలగాడ పంచాయతీ సర్పంచ్ కే శివశంకర్, పంచాయతీ కార్యదర్శి కే భాస్కర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బంగారయ్య, జే సింహాచలం, కే సూర్యనారాయణ, ఎస్ బాబురావు, కిలగాడ గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సమస్యలను అధిగమించి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తాం..




**రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు..**

**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, జూన్ 27 :** జిల్లాలో ఉన్నటువంటి సమస్యలన్నింటినీ అధిగమంచి ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయంతో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి మరియు జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ ఏడాది కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సుపరిపాలన దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సారధ్యంలో ఈ ఏడాదిలో అందించిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను గుర్తుచేసుకుంటూ ఈ నెల 23వ తేదీన రాష్ట్రస్థాయిలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయిలో కూడా నిర్వహించాలని అనుకున్నామని, అందులో భాగంగా తొలిసారిగా పార్వతీపురం మన్యం జిల్లాలో నిర్వహించుకుంటున్నట్లు మంత్రి చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు ప్రారంభోత్సవ కార్యక్రమం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగింది.

ఈ కార్యక్రమం అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ ఏడాదికి ముందు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అప్పటికి ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా ఉందన్న సంగతి అందిరకీ తెలుసునని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయని, సమర్ధవంతమైన, అనుభవమైన రాష్ట్ర ముఖ్యమంత్రి రావడంతో రాష్ట్రాన్ని క్లిష్టపరిస్థితిల నుంచి బయటకు తీసుకురావడం జరిగిందని తెలిపారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 165 సీట్లతో తమ ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారని, అందుకోసం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా నెరవేరస్తున్నట్లు చెప్పారు. 2014-19 సం.లో రాష్ట్ర జీడిపి 15 శాతం ఉండగా, తదుపరి వచ్చిన ప్రభుత్వంలో 8 నుంచి 10 శాతానికి పడిపోయిందని, మరలా దాన్ని ఘాడీలో పెట్టి 2023-24 నాటికి 12.94 శాతం రాష్ట్ర జీడిపి వచ్చేటట్లు ఈ ప్రభుత్వం కృషిచేసిందని గుర్తుచేసారు.

తల్లికి వందనం పేరిట కుటుంబంలో చదువుకునే పిల్లలు ఎంతమంది ఉంటే అంతమందికి రికార్డు స్థాయిలో రాష్ట్రవ్యాప్తంగా ఒకేరోజు రూ. 8,700 కోట్ల నిధులను 67 లక్షల మంది తల్లుల ఖాతాలో నగదును జమచేసినట్లు మంత్రి వివరించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్టును రద్దు చేశామన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా 90 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పనిముట్లను వ్యవసాయ సాగు కొరకు రైతులకు పంపిణీ చేసినట్లు చెప్పారు. మన రాష్ట్రం వ్యవసాయంపై ఆధారపడి ఉందని, డ్రోన్ టెక్నాలజీని ఉపయోగించుకొని వ్యవసాయంలో పెనుమార్పులకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు. అలాగే వ్యవసాయంతో పాటు ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తూ, ఆ దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు మంత్రి స్పష్టం చేసారు. ఉద్యానవన పంటలకు కనీస మద్ధతు ధర కల్పిస్తున్నామని, ఎప్పుడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 గం.లల్లోగా రైతుల ఖాతాల్లో నగదును జమచేసి రికార్డు సృష్టించామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా దేశంలో ఎక్కడా లేని విధంగా రూ.4వేల నుంచి రూ.15వేల వరకు పెంపుదల చేస్తూ ప్రతి నెలా 1వ తేదీన లబ్ధిదారుల ఇంటివద్దనే పింఛన్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని 65 లక్షల మందికి రూ.34వేల కోట్లను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పేదవారికి ఆకలిని తీర్చే అన్నా క్యాంటిన్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గం లోనూ ఒక అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేయడమే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా 200 అన్నాక్యాంటీన్లలో రూ.5లకే ఆహారాన్ని అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో మరొకటి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ పథకమని, దానిలో భాగంగా వాటిని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఇందులో మహిళా లబ్ధిదారులు ముందుగా డబ్బులు పెట్టి గ్యాస్ కొనుగోలు చేస్తున్న ఇబ్బందులను గుర్తించి, ఇకపై ముందుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమచేసి, ఆ నగదుతో గ్యాస్ సిలిండర్లు కొనుగోలు చేసుకునేలా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు.

ఇప్పటివరకు వెంటిలేటర్ పై ఉన్న రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం ఆక్సిజన్ అందిస్తుందని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో మున్ముందు కూడా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి పయనిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేసారు.

ఈ జిల్లా జీడీపీని తీసుకుంటే చాలా ఆనందంగా ఉందని, ఇది మారుమూల గిరిజన ప్రాంతమని,జిల్లా ఏర్పడినప్పటికి 12.06 శాతంగా ఉండే జీడీపీ 2023-24సం.లో 16.94 శాతం వృద్ధి సాధించి రాష్ట్రంలోనే ద్వితీయ స్థానంలో నిలిచిందని పేర్కొన్నారు. ఇందుకు కృషిచేసిన ప్రజాప్రతినిధులు, జిల్లా యంత్రాంగం, జిల్లా అధికారులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ముఖ్యంగా ఈ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల సమస్య ఎక్కువగా ఉందని, ఈ ప్రాంతంలో పనిచేసేందుకు ఆసక్తి చూపడం లేదన్నారు. అందుకే ఒక నిర్ణయం తీసుకున్నామని, ఇకపై బదిలీలు జరిగితే వారి స్థానంలో వేరే అధికారి చేరిన పిదపే బదిలీలను చేపట్టాలని అధికారులను ఆదేశించామని అన్నారు. ప్రస్తుతం ఉన్న 50 శాతం మంది ఉద్యోగులతో జిల్లాను ఏ విధంగా అభివృద్ధి చేయగలమో ప్రణాళికలను సిద్ధం చేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జిల్లాలో జీడి దిగుబడి బాగా ఉందని, అందుకే జిల్లా ప్రధాన కేంద్రంలో జీడి ప్రోసెసింగ్ యూనిట్ ను ఏర్పాటు చేసామని, తద్వారా ఉద్యానవన పంటలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. విద్యావ్యవస్థలో పెనుమార్పులు వచ్చాయని, తద్వారా పదవ తరగతి, ఇంటర్ ఫలితాల్లో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిన సంగతిని మంత్రి గుర్తుచేసారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఈ ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అందులో భాగంగా ఈ మాసంలో రాష్ట్ర విద్యా శాఖ మంత్రి చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ కార్యక్రమాన్ని జరుపుకున్నట్లు తెలిపారు. గతంలో ఉన్నత పాఠశాల స్థాయి వరకే ఉండే మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ విద్యార్థుల వరకు కొనసాగిస్తున్నట్లు చెప్పారు.

గతంలో గుంతలు పడిన రహదారులతో ప్రజలు నానా అవస్థలు పడేవారని, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి చొరవతో అన్ని రోడ్లకు మరమ్మతులు చేపట్టడం జరిగిందని వివరించారు. ముఖ్యంగా గిరిజన గ్రామాల్లో డోలీ మోతలు గతంలో ఉంటే , వాటికి పూర్తిగా స్వస్తి పలికి 110 గ్రామాలకు బ్రహ్మాండమైన తారు రోడ్లను వేసి రహదారి సౌకర్యం కల్పించగలిగామని అన్నారు. రానున్న ఆరు మాసాల్లో మిగిలిన రోడ్లను కూడా పూర్తిచేసి అన్ని గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

జలవనరుల విషయంలో జంఝావతికి ఒడిషా రాష్ట్రంతో సమస్యలు ఉన్నాయని, దాన్ని అధిగమించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని , తద్వారా 15వేల ఎకరాలకు సాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కొఠియా గ్రామస్తుల సమస్యను కూడా త్వరలో పరిష్కరిస్తామని చెప్పారు.

జిల్లా కేంద్రాన్ని చూస్తే గ్రామ వాతావరణం తలపిస్తుందని, కాబట్టి పార్వతీపురం పట్టణ రూపురేఖలు ముందుగా మార్చాలని, ఇందుకోసం వెడల్పైన రోడ్లు, పార్కులు, పచ్చదనం కనిపించేలా అభివృద్ధి చేసుకోవాల్సి ఉందన్నారు. అలాగే ఇక్కడ సరైన ప్రభుత్వ కార్యాలయాలు లేవని, త్వరలో వాటిని కూడా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందని మంత్రి తెలిపారు.

జిల్లాలో 38 ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నప్పటికీ, అందులో పూర్తిస్థాయిలో వైద్యులు లేరని అన్నారు. అలాగే ఈ జిల్లాలో 30,50,100,150 బెడ్లు గల ఆసుపత్రులు ఉన్నాయని, వాటిలో కూడా తగినంత వైద్యులు, సిబ్బంది లేరని చెప్పారు. సిటీ స్కాన్, ఎంఆర్ఐ స్కాన్లు అవసరమై ఉన్నాయని, వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలో గల మెడిసిన్ పూర్తిచేసిన వైద్యులను నియమించుకునేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

గత ప్రభుత్వంలో చేసిన రీసర్వే వలన భూవివరాలు, రికార్డులు సక్రమంగా లేక రైతులు, భూయజమానులు చాలా నష్టపోయారని అన్నారు. తద్వారా అనేక రెవిన్యూ సమస్యలు వస్తున్నాయని మంత్రి తెలిపారు. వాటిని ఏడాదిలోగా ప్రక్షాలన చేస్తూ సరైన రికార్డులను సిద్ధం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేసారని, దానిపై అధికారులు కసరత్తు చేస్తున్నారని అన్నారు.

ఈ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, అందుకే మంచి కంపెనీలను తీసుకువచ్చి పర్యాటకంగా ఈ జిల్లాను అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. జిల్లాలో ఏనుగుల సమస్య కూడా ఉందని, దీనిపై రాష్ట్ర ఉపముఖ్యమంత్రి చొరవ తీసుకొని కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకువచ్చారని తెలిపారు. వాటికి శిక్షణ జరుగుతుందని, అది పూర్తయిన వెంటనే ప్రపథమంగా పార్వతీపురం మన్యం జిల్లాకు కేటాయించి ఏనుగుల సమస్యకు శాస్వత పరిష్కారం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అటవీ ప్రాంతంలో సరైన రహదారులు లేవని, మానవతా ధృక్పధంతో ఆలోచించి ప్రజా అవసరాలకు ఉపయోగపడేలా కృషిచేయాలని అటవీ శాఖాధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని అన్నారు.

మైనర్ ఇరిగేషన్ ట్యాంకుల వలన జిల్లాకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని, అందుకే వాటిని క్రమ పద్ధతిలో పనులు చేపట్టాలని అధికారులకు సూచించినట్లు చెప్పారు. ఇప్పటికే 95 శాతం పనులు పూర్తిచేసి నిరుపయోగంగా అంగన్వాడీ భవనాలు, ఇతర ప్రభుత్వ భవనాలను త్వరలో పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

ప్రభుత్వం చేసే సంక్షేమ , అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేయాలంటే ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేయాలని , ప్రస్తుతం జిల్లాలో ఉన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తామని మంత్రి వివిరించారు.

ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ , కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరీ, స్థానిక శాసనసభ్యులు బోనెల విజయచంద్ర, జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ఐటిడిఏ పీఓలు అశుతోష్ శ్రీవాస్తవ, సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత తదితరులు పాల్గొన్నారు.

## దారెల, కొండపడ గ్రామాలలో ఘనంగా రథయాత్ర మహోత్సవాలు







- దారెలలో ఉత్సవ కమిటీకి 20వేలు అందించిన దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి.
- రథయాత్రను తిలకించిన కూటమి నాయకులు, మండల ఎంపీడీవో సత్యనారాయణ మూర్తి.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 27.**అల్లూరి జిల్లా, ముంచంగిపుట్టు మండలంలో గల దారేల, కొండపడ గ్రామాలలో శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగాయి. దారెలలో నూతన రథంతో రథయాత్ర కొనసాగగా ఉత్సవ కమిటీ కు 20వేలు ఆర్థిక సహాయం దారేల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి అందించారు. దారేల పంచాయతీ కేంద్రంలో 1962 సంవత్సరం నుంచి జరుగుతున్న జగన్నాథ స్వామి రథయాత్ర సందర్భంగా నూతన జగన్నాథస్వామి రథాని సర్పంచ్ పాంగి పాండురంగస్వామి, ఎంపిటిసి పాంగి మల్లికార్జున్ ప్రారంభించారు. జగన్నాథ రథయాత్ర దిగ్విజయంగా జరగాలని, భక్తులు వారి కుటుంబాలు కలకాలం చల్లగా ఉండాలని జగన్నాథ స్వామి ఆశీషులు ఉండాలని వారు ఆకాంక్షించారు. పంచాయతీ ప్రజలతో పాటు అశేష భక్తుల మధ్య జగన్నాథస్వామి రథయాత్ర ఘనంగా జరిగింది. కొండపడలో రథయాత్ర సందర్భంగా మండల కూటమి నాయకులు శ్రావణ్ కుమార్, చిన్నిబాబు, సతీష్ కుమార్ తో పాటు మండల ఎంపీడీవో సత్యనారాయణమూర్తి ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రని తిలకించారు. ఈ కార్యక్రమాలలో చిన్ని, ఆనంద్, పాంగి వైకుంఠం, మన్మధరావు, ఈశ్వరరావు, లోయితాష్, గోపాల్, ఆనందరావు, యువరాజు, శంకర్, మనోజ్, రుక్మణ్, చెండా మోహన్, పంతులు లోయిథాస్, మాత్యరాజు, హనుమంత్, నాగరాజు, పుర్బో, రాము, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హుకుంపేట మండల అబ్జర్వర్ గా కొయ్యూరు వాసి...

- టిడిపి మండల ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు



**కొయ్యూరు పెన్ పవర్ జూన్ 27:**

తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ అరకు నియోజకవర్గం హుకుంపేట మండలానికి కొయ్యూరు మండలం ప్రధాన కార్యదర్శి, క్లస్టర్. తోట వీర సత్యనారాయణ (దొరబాబు) ఎంపిక చేయడం జరిగింది.

ఈ సందర్భంగా దొరబాబు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ...

నాకు పార్టీ ఇచ్చిన బాధ్యతను సంస్థ గత ఎన్నికలను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తాన్నారు కష్టపడే వారికి చమచిత స్థానం కల్పించి అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన అన్నారు కష్టపడి పార్టీ కోసం పనిచేసే నాలాంటి కార్యకర్తలకు అంతటి గొప్ప అవకాశాన్ని కల్పించిన నారా చంద్రబాబు నాయుడు కి. లోకేష్ బాబు కి ధన్యవాదాలు తెలిపారు.

# లంకెలపాలెం రోడ్డు ప్రమాదం నేపథ్యంలో జిల్లా ఎస్పీ సమీక్ష





**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 27** : లంకెలపాలెం కూడలిలో జూన్ 23 రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతున్న వారిలో మరికొంతమంది మృతిచెందడంతో, మృతుల సంఖ్య ఐదుకు చేరింది. గంగవరం పోర్ట్ నుండి తెలంగాణలోని సిద్ధిపేటకు సెనగలు తరలిస్తున్న లారీ వేగంగా వెళ్ళి, ట్రాఫిక్ సిగ్నల్ వద్ద ఆగి ఉన్న వాహనాలపై దూసుకెళ్లడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా, 17 మంది గాయపడ్డారు. ఈ సంఘటన నేపథ్యంలో రోడ్ సేఫ్టీ పరిరక్షణ చర్యలపై, రోడ్ ఇంజినీరింగ్ లో తగిన మార్పులు చేసేందుకు తీసుకోవలసిన చర్యలపై జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జిల్లా రవాణాశాఖ అధికారి జి.మనోహర్, డీఎస్పీ వి.విష్ణు స్వరూప్ తో కలిసి ఘటన స్థలంలో సమీక్ష నిర్వహించారు. ప్రమాద స్థలంలో ట్రాఫిక్ నిబంధనల అమలు, వేగ నియంత్రణ, సిగ్నల్ వ్యవస్థ నిర్వహణ, ప్రమాదకరం గా ఉండే మలుపులు, డివైడర్లు, సైన్ బోర్డుల ఏర్పాటు వంటి అంశాలపై సమీక్షించి తగిన సూచనలు జారీ చేశారు. రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయడంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమీక్షలో రవాణా శాఖ అధికారి జి.మనోహర్, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ వి.విష్ణు స్వరూప్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్లు కె.ప్రవీణ్ కుమార్, పి.గోపీకృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## హెూంగార్డు ఆర్థిక సాయం చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా



**అనకాపల్లి, పెన్ పవర్, జూన్ 27** : జిల్లా, పరవాడ పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా విధులు నిర్వహించి, ఇటీవల పదవీ విరమణ పొందిన కె.రాము నాయుడుకు, అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆర్థిక సహాయం అందజేశారు. ఉమ్మడి అల్లూరి సీతారామరాజు మరియు అనకాపల్లి జిల్లాల్లో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులు స్వచ్ఛందంగా విరమణ చెందిన సహెూద్యోగికి ఒక రోజు డ్యూటీ అలవెన్స్ రూపంలో కూడగట్టిన రూ.4,04,965ల నగదు చెక్‌ను ఎస్పీ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రామునాయుడు తన విధులను బాధ్యతాయుతంగా, విశ్వాసపాత్రంగా నిర్వర్తించారని, ఆయన సేవలు ప్రశంసనీయమైనవనీ అన్నారు. హెూంగార్డుల సంక్షేమం దృష్టిలో పెట్టుకొని, విధి నిర్వహణలో మరణించినా లేదా పదవీ విరమణ పొందిన హెూంగార్డులకు ఆర్థిక సహాయం అందించేందుకు, ఈ రెండు జిల్లాల్లో హెూంగార్డులు స్వచ్ఛందంగా ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా అందించడం అభినందనీయమని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ పరిపాలన అధికారి ఏ.రామ్ కుమార్, సూపరింటెండెంట్ ప్రతాప్ శేషయ్య, జూనియర్ అసిస్టెంట్ రమేష్ పాల్గొన్నారు.

## నేడు అత్యంత వైభవంగా ఒడిస్సా దాసుడుచే ఊంజల్ సేవ







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 27** : శ్రీ వరాహ లక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం సింహాచలంలో నేడు అత్యంత వైభవంగా ఒడిస్సా దాసుడుచే ఊంజల్ సేవ ( ఉయ్యాల సేవ) జరిపించబడినది. దాసుడు బాబు ప్రతీ సంవత్సరం ఒరిస్సా పట్టుపుర గ్రామం నుంచి సింహాచలం వచ్చి, సుమారు మూడు నెలలు ఉండి అప్పన్న స్వామికి వివిధ కైంకర్యాలు జరిపిస్తారు. దానిలో భాగంగా ఈ రోజు కళ్యాణ మండపంలో దేవేరులతో కూడిన ఉత్సవ మూర్తి గోవిందరాజస్వామిని శేష శయన మూర్తిగా సుందరంగా అలంకారాలు చేసి, ఊంజల్ సేవ అత్యంత వైభవంగా కనుల పండుగ, జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో తోపాటు పలువురు ఏఈఓలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభముగా స్వామివారి నిత్య కల్యాణం







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 27** : ప్రముఖ పుణ్యక్షేత్రముగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్య కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఆర్జిత సేవల్లో భాగంగా అర్చక స్వాములు ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. నిత్య కళ్యాణములో పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరముస్వామివారి అంతరాలయ దర్శనం కల్పించారు.

## నేడు అత్యంత వైభవంగా పునర్వసు హెూమం







**సింహాచలం, పెన్ పవర్, జూన్ 27** : శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం, సింహాచలంలో అత్యంత వైభవంగా పునర్వసు హెూమం సింహగిరి పై గల గంగధార సమీపంలో గల ఉప ఆలయం రామాలయంలో శ్రీరాముని జన్మ నక్షత్రం అయిన పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని, శ్రీరామ షడక్షరి మరియు సంక్షిప్త రామాయణం పారాయణం అత్యంత వైభవంగా జరిపించారు. ప్రతి నెల శ్రీరాముని జన్మ నక్షత్రం పునర్వసు నక్షత్రం పురస్కరించుకొని శ్రీ స్వామివారి ఉపాయాలయమైన రామాలయం నందు పునర్వసు హెూమం అత్యంత వైభముగా జరిపించబడును. హెూమం సందర్భంగా శ్రీరాముని సంక్షిప్త రామాయణం పారాయణం శ్రీరాముని షడక్షరి పారాయణం స్వామివారి ఆలయ వేద పండితులు మరియు అర్చక స్వాములు అత్యంత వైభవంగా నిర్వహించారు. కావున భక్తులందరూ ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తిని ఒకసారి ఆయన గుణగణాలను బాలరాముని స్మరించుకుంటూ శ్రీ సంక్షిప్త రామాయణం మరియు శ్రీరాముని షడక్షరి పారాయణం చేస్తారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కుజబంగిలో వివాహిత ఉరివేసుకొని ఆత్మహత్య

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాం.

### ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, జూన్ 27.**మండలంలో గల బంగారుమెట్ట పంచాయతీ, కుజబంగి గ్రామానికి చెందిన కిల్లో స్వప్న (22) అనే వివాహిత ఇంట్లో చున్నీ తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుందని ముంచంగిపుట్టు ఎస్సై జె రామకృష్ణ తెలిపారు. ఎస్సై అందించిన వివరాల ప్రకారం.. ఈనెల 26 తేదీన సాయంత్రం 5 గంటల సమయంలో కుజబంగి గ్రామనికి చెందిన కిల్లో స్వప్న( 22 ) అనే వివాహిత ఇంట్లో చున్నీతో ఉరి వేసుకోగా.. ఆమె భర్త కిల్లో తిరుపతి, బంధువులు కిలగాడ హాస్పిటల్ హుటాహుటిన తరలించరన్నారు. అయితే ఆమె అక్కడ మరణించినట్లు వైద్య అధికారులు ధృవీకరించారని ఆయన అన్నారు. స్వప్న మరణానికి గల కారణాలు ఆమె భర్త తిరుపతి వేరే మహిళలలతో ఫోన్ లో తరుచు మాట్లాడుతుండే వారని, ఆ విషయంలో భార్యాభర్తల మధ్య గొడవ జరగగా స్వప్న మనస్థాపానికి గురై ఇంటి లోపలకి వెళ్లి తలుపు గడియ పెట్టుకుని చున్నీతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసు కుందని ఆయన అన్నారు. ఘటన పై పోలీస్ కేసు నమోదు చేసి మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి, పోస్ట్ మార్టం జరిపించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. జరిగిన ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



## అరకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గొడుగుల పంపిణీ



**దుంబ్రిగుడ, పెన్ పవర్,జూన్ 27:** అరకు ప్రభుత్వ పాఠశాలలో ,8, 9 10 తరగతులు చదువుచున్న విద్యార్థినులకు సుమారు 250 మందికి ఇండో హ్యూమన్ రైట్స్ కేర్ సంస్థ ఆధ్వర్యంలో అరకు సర్పంచ్ శారద చేతులు మీదుగా ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ శారద మాట్లాడుతూ బాలికలు వివిధ గ్రామాల నుండి వర్షంలో తడుచుకుంటూ అనేక ఇబ్బందులు పడుతూ పాఠశాలకు వస్తున్నారని గమనించి ఐ హెచ్ ఆర్ సి సంస్థకు విన్నవించగా వెంటనే గొడుగులు ఉచితంగా పంపిణీ చేశారు.గొడుగులు ఉచితంగా ఇచ్చినందుకు పాఠశాల విద్యార్థుల,మా తరుపున ఇండో హ్యూమన్ రైట్ సంస్థ కు హృదయ పూర్వక కృతజ్ఞత తెలుపుతున్నామన్నారు. అనంతరం ఐ హెచ్ అర్ సి సంస్థ వ్యవస్థాపకుడు మరియు ఛైర్మన్ రాజనా ప్రసాదరావు మాట్లాడుతూ వర్షాలు పడుతున్న కారణంగా అనేక ఇబ్బందులు ప్రతి ఒక్కరూ వెనుకబడిన తరగతులు వెనుకబడిన ప్రజల పట్ల సేవాభావం కలిగి ఉండాలని వారిని అభివృద్ధిలో నడిపించాలని తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. గతంలో కూడా సంస్థ అరకులో అనేక కార్యక్రమాలు అనేక మెడికల్ క్యాంపు ల ద్వారా వైద్య సేవలు సహాయ సహకారాలు కోవిడ్ లో రేషన్ పంపిణీ వస్త్రాల పంపిణీ చేయడం జరిగిందని మాదకద్రవ్యాల నివారణ పట్ల అనేక అవగాహన సదస్సులు నిర్వహించామని మానవ హక్కులు పట్ల అవగాహన కల్పిస్తూ మానవ హక్కులను కాపాడుతామని తెలియజేస్తూ అనేక సహాయ సహకారాలు గతంలో అందించామని తెలిపారు. కుటుంబ సమస్యలు సివిల్ క్రిమినల్ కేసులు ఇతర సమస్యలు సంస్థ ఏ లాభా ఫ్యాక్ష లేకుండా పరిష్కరించడం జరిగింది అని అరకులో మానవ హక్కులను ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని అదేవిధంగా ప్రతి ఒక్కరూ దేశం కొరకు దేశ అభివృద్ధి దేశ భద్రత కొరకు భాగస్వామ్యం కావాలని కోరుకుంటున్నామని పిలుపునిచ్చారు. అదేవిధంగా సంస్థ ముఖ్యంగా కుల మత వర్ణ ప్రాంత పొట్టి పొడవు తెలుపు నలుపు ఆడ మగ తేడా లేకుండా సమానత్వంగా చేయడం దేశ అభివృద్ధిలో ఐ హెచ్ ఆర్ సి సంస్థ ముఖ్య పాత్ర పోషిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ నేషనల్ జనరల్ సెక్రటరీ పిఐఎస్ రాజు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు జి సత్యనారాయణ, జనరల్ సెక్రెటరీ ఎం వెంకటేశ్వర్లు, అడ్వైజర్ జి రాము, ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మోజి, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు హరి పవన్ కుమార్, నేషనల్ వెల్ఫేర్ సెక్రెటరీ శ్రీనివాస్, అడ్వైజర్ కమిటీ ఏ పెదబాబు, మరియు ఇతర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి వెన్నుపోటు పొడిచిన వారికి రాజకీయ సమాదే





**గోపాలపట్నం, పెన్ పవర్, జూన్ 27** : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వెన్నుపోటు పొడిచిన వారికి రాజకీయ సమాదేనని మాజీ శాసనసభ్యులు మళ్ళ విజయ ప్రసాద్ అన్నారు. జీవీఎంసీ 91, 92వ వార్డులు బాజీ జంక్షన్, ఆర్ఆర్ గ్రాండ్లో ఏర్పాటు చేసి, వార్డ్ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమేశంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త మళ్ళ విజయ ప్రసాద్ పాల్గొన్నారు. పార్టీ క్యాడర్ కు దశ, దిశ నిర్దేశించారు. వాట్ కార్పొరేటర్లు తో పాటు జీవీఎంసీ కో- ఆప్షన్ మెంబర్ గా పార్టీ అవకాశం కల్పిస్తే, మీయొక్క స్వార్థం కోసం పార్టీని తాకట్టు పెట్టడం దుర్మార్గమని తెలిపారు. అదే విధంగా పార్టీ నాయకులు అందరూ ఒకే మాట మీద ఉండి, 91,92వ వార్డుల పార్టీ బలోపేతానికి కృషి చేసి, పార్టీ నీ బూత్ స్థాయిలో బలోపేతం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు బాబ్జి నాయుడు, రాష్ట్ర మివగణ విభాగం ప్రధాన కార్యదర్శి దొడ్డి కిరణ్, పార్టీ నాయకులు గొర్లె అప్పలస్వామినాయుడు, ఆళ్ళ పైడిరాజు, చుక్క పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చెత్తనుంచి సంపద సృష్టిస్తున్నారు

## గత పాలకులు చెత్తపై పన్నులేస్తే..

ప్లాంట్ లో చెత్త నుంచి విద్యుత్ తయారీ యూనిట్ పరిశీలించిన ముఖ్యమంత్రి :ప్రత్తిపాటి.

అక్టోబర్ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డులన్నీ పచ్చదనంతో కళకళలాడాలన్న సీఎం : ప్రత్తిపాటి.









**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 27:**

చిలకలూరిపేట: గత పాలకులు చెత్తపై పన్నులేసి ప్రజల్ని దోచుకుంటే.. చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తూ, ప్రజలకు ఆదాయం వచ్చేలా చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలియచేశారు. ఆర్వీఆర్ జేసీ కళాశాల యాజమాన్యం.. ఏపీ పోలీస్ శాఖ ఏర్పాటుచేసిన జాతీయస్థాయి ఏఐ హ్యాకథాన్ కు హాజరైన ముఖ్యమంత్రి చంద్రబాబు, కార్యక్రమానంతరం సమీపంలోని వేస్ట్ మేనేజ్ మెంట్ ప్లాంట్ ను పరిశీలించి చెత్త నిర్వహణపై అధికారులకు పలు కీలకసూచనలు చేశారని ప్రత్తిపాటి తెలిపారు. డంపింగ్ యార్డ్ ల నుంచి తరలించే చెత్తను తడి...పొడి గా వేరుచేసి విద్యుత్ ఉత్పత్తితోపాటు.. సేంద్రీయ ఎరువు తయారీ విధానాల్ని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారని ప్రత్తిపాటి తెలిపారు. రోజుకి 20 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారన్నారు. అక్టోబర్ నాటికి రాష్ట్రంలోని డంపింగ్ యార్డ్ ల్లో ఎక్కడా చెత్త కుప్పలు కనిపించడానికి వీల్లేదన్న ముఖ్యమంత్రి.. వాటిని సుందరీకరించి ప్రజలకు మంచి ఆహ్లాదాన్ని అందించే పార్కుల్లా తీర్చిదిద్దాలని అధికారుల్ని ఆదేశించారని ప్రత్తిపాటి తెలిపారు. గత పాలకులు చెత్తపై పన్నులేసి ప్రజల్ని పీల్చిపిప్పి చేస్తే, చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తూ ప్రజలకు పంచుతున్న తీరు ఆయన ఆలోచనావిధానం.. గొప్ప పనితీరుకు నిదర్శమని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. ప్లాంట్ పరిశీలించిన వారిలో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ, ఉమ్మడి గుంటూరు జిల్లా ఎమ్మెల్యే లు, జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, వివిధ శాఖల చైర్మన్ లు, అధికారులు ఉన్నారు.

## విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయంను సందర్శించిన ఎమ్మెల్యే డా.చదలవాడ





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 27**

నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు శుక్రవారం విద్యుత్ శాఖ ఎస్ఈ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. అనంతరం విద్యుత్ అధికారుల సమావేశంలో పాల్గొని కోటప్పకొండ నాగేంద్ర స్వామి పుట్ట వద్ద నుండి కొండపై ఉన్న బాలకోటయ్య దేవస్థానం వరకు విద్యుత్ స్తంభాల ఏర్పాటు చేయలని ఆదేశాలు జరిచేసారు. విద్యుత్ సరఫరా మిగతా సాంకేతిక సమస్యలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి భక్తుడు పర్యాటనకు ఇబ్బందులు పడకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దేవస్థాన ప్రాంతాల్లో రాత్రివేళల్లో సరైన వెలుతురు ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా ర్యాలీ...

డ్రగ్స్ నివారణ - యువత రక్షణ...

డ్రగ్స్ వద్దు, చదువే ముద్దు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జూన్ 27**

పల్నాడు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నరసరావుపేటలో శుక్రవారం "డ్రగ్స్ నివారణ - యువత రక్షణ" అనే నినాదంతో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు డా. చదలవాడ అరవింద్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. పల్నాడు రోడ్ బాలుర ఉన్నత పాఠశాల నుండి పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ వరకు ర్యాలీ కోనసాగింది. ఈ ర్యాలీలో, ఆర్డి డి ఒ శ్రీలత, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు, డిఎస్పీ నాగేశ్వరరావు మరియు విద్యార్థులు, యువత, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, పోలీసులు పాల్గొని "డ్రగ్స్ వద్దు బ్రో - డ్రగ్స్ వద్దు, చదువే ముద్దు" అంటూ ప్రజల్లో అవగాహన కలిగించే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.చదలవాడ మాట్లాడుతూ యువత మత్తులో మునిగితే, దేశ భవిష్యత్తు చీకటిలో మునుగుతుంది అందుకే మత్తును త్రోసి వేయాలి, మానవత్వాన్ని ముందుకు తీసుకెళ్లాలి. యువత దేశ భవిష్యత్తు మాదక ద్రవ్యాల వలయంలో చిక్కుకోకుండా చైతన్యవంతులుగా ఎదగాల్సిన అవసరం ఉందన్నారు, విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ కలిసికట్టుగా డ్రగ్స్‌పై పోరాటం చేయాలి అని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వాడకాన్ని సమూలంగా అరికట్టాలంటే విద్య, పోలీస్, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్తలు, పట్టణ ప్రజలు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం, ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**పెన్ పవర్, గుంటూరు, జూన్. 29**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతం చేశామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని 20వ డివిజన్ సంపత్ నగర్ ఎక్స్టెన్షన్ కొబ్బరి తోట మెయిన్ రోడ్డు నందు 99.85 లక్షలతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లకు, 22వ డివిజన్ లోని శ్రీనివాసరావు పేట మాచర్ల బజార్ నందు 22.50 లక్షలతో సిసి డ్రైన్లు, కల్వర్టు నిర్మించుటకు మరియు శ్రీనివాసరావుపేట రిజర్వాయర్ ప్రాంగణంలో 17 లక్షలతో ప్రహరీ గోడ మరియు టాయిలెట్స్ నిర్మించుటకు మొత్తం 1.39 కోట్ల రూపాయల అంచనాలతో నిర్మించ తలపెట్టిన వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మేయర్ కోవెలమూడి రవీంద్రలు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ. గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ఎప్పటి నుండో అభివృద్ధికి నోచుకొని డివిజన్ల మీద దృషి పెట్టి అభివృద్ధి పనులు చేస్తున్నామని, సాక్షాత్తు గత మాజీ మేయర్ ఇక్కడ 20 డివిజన్ కు కార్పొరేటర్ గా వ్యవహరిస్తూ, పేదవారు ఎక్కువగా నివసించే కొబ్బరితోట ప్రాంతంలో కనీసం రోడ్లు, డ్రైన్లు కూడా వేయని అసమర్ధుడు అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. అదే విధంగా శ్రీనివాసరావుపేట ప్రాంతాలు చిన్నపాటి వర్షానికి మునిగిపోతాయని, గడిచిన 5 ఏళ్లలో ఇక్కడ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, తాము అధికారంలో వచ్చిన తరువాత 22 డివిజన్ లో లక్షలాది రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని, ఈ రోజు మాచర్ల బజార్, శ్రీనివాసరావుపేట రిజర్వాయరు ప్రాంతంలో 17లక్షలతో ప్రహరీగోడ మరియు టాయిలెట్స్ నిర్మాణాలకు శ్రీకారం చుట్టామని, మిగిలిన ప్రాంతాల్లో పనులు వేగవంతం చేసి పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతులకు 4రోజులు ముందుగా రేషన్ బియ్యం జూలై నెలకు సంబంధించిన 65 సంవత్సరాల పైబడిన వృద్ధులు మరియు దివ్యాంగులకు రేషన్ డోర్ డెలివరీ జూన్ 26 నుండి ప్రారంభించటం జరిగిందని, వృద్ధులు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే రేషన్ అందించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం జూన్ నెలలో ప్రత్యేక చర్యలు తీసు కున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నాగుర్ వలి, తన్నీరు కృష్ణ, రబ్బానీ,షేక్ షరీఫుదిన్, అప్పిశెట్టి రంగ, షేక్ రఫీ, చింతకాయల రామారావు, చింతకాయల సాయి, కొర్రపాటి నాగేశ్వర రావు,ఆళ్ల హరి, బీడింగ్ సుభాని, రామిశెట్టి వెంకటేశ్వర్లు, చాంద్ , ఇమ్రాన్, టెనెట్ హౌస్ బాబు,ఈగ వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంభవించే వరదలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి -జిల్లా కలెక్టర్





**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం,జూన్, 27:**

జిల్లాలో సంభవించే వరదలను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ సమావేశపు మందిరంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వరదల సంసిద్ధతపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గతంలో సంభవించిన వరదల అనుభవాలను దృష్టిలో పెట్టుకుని తగిన విధంగా ముందస్తు చర్యలను చేపట్టాలన్నారు. ఈ క్రమంలో ఆయన బందరు, ఉయ్యూరు, గుడివాడ రెవెన్యూ డివిజన్ల పరిధిలోని గ్రామాలలో గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారా అని ముగ్గురు ఆర్డీవోలను ఆరా తీయగా, ఇప్పటికే సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ముఖ్యంగా తీర ప్రాంతంలోని లంక గ్రామాల ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని, వారి పశువులను వదిలిపెట్టి పునరావాస కేంద్రాలకు వచ్చేందుకు సిద్ధంగా ఉండరని, పరిస్థితులను వారికి అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. లైన్ డిపార్ట్మెంట్ అధికారులతో కూడా సమావేశాలు నిర్వహించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై చర్చించాలన్నారు. విపత్తుల సమయంలో అవసరమైన లైఫ్ జాకెట్లు, ఇసుక బస్తాలు, తాళ్లు, టార్చ్ లైట్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు, దోమతెరలు తదితర సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. చివరి క్షణంలో ఇబ్బంది పడకుండా ఉండేందుకు పెద్ద మొత్తంలో బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు విక్రయించే వారి ఫోన్ నెంబర్లను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. కాలువలు, చెరువులకు పడిన గండ్లను గుర్తించి తక్షణమే కట్టలను బలోపేతం చేసే విధంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, సహాయ కలెక్టర్ ఫరీద్ జైద్, కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు, గుడివాడ, ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ల అధికారులు కే స్వాతి, జి బాలసుబ్రమణ్యం, బీఎస్ హేలా షారోన్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ మోహన్ రావు, డ్రైనేజీ శాఖ ఈఈ కిరణ్ కుమార్, డీఎస్ఓ వి పార్వతి, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## వెలగని వీధి దీపాలు

బిక్కు బిక్కుమంటూ జీవనం

గన్నవరం నియోజకవర్గం





**విజయవాడ రూరల్, పెన్ పవర్, జూన్ 27**

నున్న శాంతి వనం ఎన్టీఆర్ హౌసింగ్ కాలనీ (జగనన్న కాలనీ) బ్లాక్-1 లో 250 కుటుంబాలకు పైగా జీవనం సాగిస్తున్నారు ఇక్కడ కనీసం వీధి లైట్లు లేనందున రాత్రి వేళల్లో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దింతో ఆ కాలనీ లో జీవనం సాగిస్తున్న ప్రజలు రాత్రి అయితే చిమ్మ చీకట్లోనే నడక సాగిస్తున్నారు ఇదే క్రమంలో రాత్రివేళ బయటకు రావాలంటే బిక్కు బిక్కుమంటూ భయంతో రావాల్సి వస్తుందని వాపోతున్నారు. అలాగే కొన్ని సార్లు పాములు, తేలు కాటుకు గురైన సంఘటనలు ఉన్నాయని వీధి లైట్లు వెలగక పోవటంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని ఎన్ని సార్లు సంబంధిత అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదని, అలాగే పంచాయతీ లో అర్జీ పెట్టుకున్న పంచాయతీ వారు అది మా పరిధిలోకి రాదని చెప్పి చేతులు దులిపేసుకుంటున్నారు. అదే విధంగా కాలనీ లో నివసిస్తున్న మహిళలు, గర్భిణీలు, చిన్న పిల్లలు ఏదైనా పనిమీద కానీ ఆరోగ్య పరంగా కానీ బయటికి రావాలంటే చాలా బయపడుతున్నారు కావున ప్రభుత్వం స్పందించి మా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము.

## సి. సి. రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కటకం

**స్టాఫ్ రిపోర్టర్, (పెన్ పవర్) మచిలీపట్నం, జూన్, 27**

పెడన పట్టణంలో 8వ వార్డులో 15వ ఆర్థిక సంఘం నిధులైన10 లక్షల 60 వేల రూపాయలతో ఏర్పాటుచేసిన సి సి రోడ్డు నిర్మాణ పనులను 8 వ వార్డు కౌన్సిలర్ కటకం. ప్రసాద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కాగిత రామాంజనేయులు, వార్డు ఎమినిటీ సెక్రటరీ వేముల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# సీ మౌత్ ను ఆక్రమించిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలి, సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

## - సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి డిమాండ్







**చీరాల,పెన్ పవర్,జూన్ 27**

ఈపురుపాలెం స్టేట్ కట్ సీ మౌత్ కాలువను ఆక్రమించిన భూ కబ్జా దార్లపై క్రిమినల్ కేసులు పెట్టాలని, అందుకు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి గారు డిమాండ్ చేశారు. గత పది రోజులుగా సీ మౌత్ ఆక్రమణ పై స్థానిక మత్యకారులు చేస్తున్న ఆందోళన నేపథ్యంలో శుక్రవారం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఆండ్రా మాలాద్రి, జిల్లా కార్యదర్శి జి.గంగయ్య లతో కలిసి సీ మౌత్ ప్రాంతాన్ని పరిశీలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ భ్రమరా డెవలపర్స్ వారు చే నిర్మాణం జరుగుతున్న ఆలోహ రిసార్ట్స్ కోసం ఇక్కడ సహజ సిద్ధంగా ఎల్ ఆకారంలో ఉన్న సీ మౌత్ ప్రాంతాన్ని సుమారు 15.35ఎకరాలు %ఆఇఈ% కాలువ భూమిని మాయం చేశారు అని అన్నారు. అంతే కాకుండా కాలువకు సముద్రానికి మధ్యహై టైడ్ లైన్ పరిధిలో ఉన్న సహజ సిద్ధమైన ఇసుక దిబ్బలు కూడా పూర్తిగా తొలగించి పెద్దమొత్తంలో ఇసుక ను తరలించి చదును చేచినట్లు తెలిపారు. దీనితో మాత్యకారుల వృత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడింది అన్నారు. ఈ ప్రక్రియ అంతా గత ప్రభుత్వం కాలంలో ప్రారంభం అయినా కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ఈ ఆక్రమణలను తొలగిస్తాం అని వాగ్దానం చేసిన స్థానిక ఎమ్మెల్యే అనంతరం కబ్జాదారులతో కుమ్మక్కయ్యారు అన్నారు. ఇంత విద్వంసం జరుగుతున్నా జిల్లా అధికార యంత్రాంగం కూడా పూర్తిగా భూ కబ్జాదారుల కొమ్ము కాయడం చిగ్గుచేటు అన్నారు. మత్యకారులు ఆందోళనతో ఎంతో కొంత కదిలిన జిల్లా అధికార యంత్రాంగం కమిటీలు పేరుతో కాలయాపన చేయడం సరైనది కాదు అని అదే సమయంలో అప్రాంతానికి వచ్చిన జిల్లా కలెక్టర్ వేంకటమురళి గారితో అన్నారు. తక్షణమే ఆక్రమణకు గురైనా ఎల్ ఆకారంలో ఉన్న సీ మౌత్ ను పూర్తిగా పునరుద్ధరించాలి అని డిమాండ్ చేశారు. కాలువను ఆక్రమించిన వారిపై, ఇసుక దిబ్బలు చదును చేసిన వారిపై, వారికి దొంగ పట్టాలు ఇచ్చిన, సహకరించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మాత్యకారులకు అండగా సీపీఎమ్ ఉద్యమం చేపడుతాము అన్నారు. కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాబురావు, జిల్లా కమిటీ సభ్యులు పీ.కొండయ్య జీ . ఏసుబాబు, వాడరేవు మాజీ సర్పంచ్ ఏరిపిల్లి రమణ, చొక్కా రాంబాబు, పీక్కిడేవిడ్, దోనీ కనకరాజు,జి.తాతారావు, పిక్కి నారాయణ రావు, నూకరాజు, కాశీరావు, పోలయ్య, కృపానగరం, దానవై పేట, చిన బరప, పెదబరప, విజయలక్ష్మి పురం, వాడరేవు గ్రామాల కాపులు వున్నారు.

# మార్కెట్ యార్డ్ చైర్మన్ బాధ్యతలు తీసుకున్న రమేష్





**పెన్ పవర్,జూన్ 27సంతమాగులూరు**

సంతమాగులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్గా తేలప్రోలు రమేష్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సంతమాగులూరు మార్కెట్ యార్డ్ పరిధి బల్లికురవ సంతమాగులూరు మండలాలు ఉండగా మండలంలోని పుట్ట వారి పాలెం జంక్షన్ లోని మార్కెట్ యార్డు కార్యాలయంలో రమేష్ బాధ్యతలు స్వీకరించడం అభినందనీయమని మార్కెట్ యార్డు అధికారులు మండల అధికారులు తదితరులు తెలిపారు. మండలంలోని కుందూరు గ్రామానికి చెందిన తేలప్రోలు రమేష్ గత 15 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీ కి అహర్నిశలు కృషిచేసి ఎన్నికలలో పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేశారు. రమేష్ చేసినటువంటి సేవలకు పార్టీ గుర్తించి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సంతమాగులూరు మార్కెట్ యార్డు చైర్మన్ గా నియమించడం జరిగింది. దీంతో మార్కెట్ యార్డ్ బాధ్యతలు స్వీకరించిన రమేష్ గొట్టిపాటి రవికుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే పరమావదిగా పదిమందికి ఉపాధి కల్పన

### పేదల కుటుంబంలో పెద్దన్న పాత్రలో వేగేశన గాయత్రి పెట్రో పవర్ హెచ్ పి పెట్రోల్ బంక్ నూతన ప్రారంభోత్సవం చేసిన కలెక్టర్ జె వెంకట మురళి.









**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జూన్ 27**

కర్లపాలెం ఎఫ్సీఐ గోడౌన్ రోడ్డు ప్రక్కన హెచ్ పి పెట్రోల్ బంక్ ను జిల్లా కలెక్టర్ జే వెంకట మురళి, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, చీరాల ఎమ్మెల్యే కొండయ్య,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, బాపట్ల బావుడా చైర్మన్ చలగల రాజశేఖర్ బాబు, హెచ్ పి సి యల్ జిఎం ఆదిత్య హరిదాస్ లతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయత్రి పెట్రో పవర్ హెచ్ పి పెట్రోల్ బంక్ వద్ద నాయకులతో, వివిధ శాఖల అధికారులతో పండగ వాతావరణం నెలకొంది ఈ కార్యక్రమంలో ఆర్డీవో గ్లోరియా, బాపట్ల ఎమ్మార్వో సలీమా,మున్సిపల్ కమిషనర్ రఘనాథరెడ్డి, బాపట్ల డిఎస్పి రామాంజనేయులు, మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు పమిడి భాస్కరరావు, బిజెపి నాయకులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, జనసేన నాయకులు సురేష్ నామన శివన్నారాయణ, బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, కూటమి నాయకులు, బాపట్ల టిడిపి పార్టీ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.

# పదవులు బాధ్యతతో నిర్వర్తించాలి..!

## -పార్టీలకు అతీతంగా ప్రాజెక్టులను కాపాడాలి..!

**వెల్దుర్తి: జూన్ 27 (పెన్ పవర్)**

ప్రజలు అందించిన పదవులను బాధ్యతతో నిర్వర్తించాలని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధరణ సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో మండల పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ గణంకాలను అధికారులు సభకు వివరించారు. అనంతరం నూతనంగా ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన అలుగుమల్లి సంజీవ్ రెడ్డిని ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా పాలన అందించాలని సూచించారు. ప్రజా సమస్యలపై అధికారులు తక్షణమే స్పందించి.., గ్రౌండ్ లెవల్ పరిష్కరిస్తే.., వారికి ఎమ్మెల్యే వద్దకు వచ్చే పని ఉండదని.., బాధ్యతగా ప్రజా సమస్యలను పరిష్కారించాలని కోరారు. అలానే కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలు సుపరిపాలనను చూశారని, మారుమూల పల్లెల్లో సైతం అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని వివరించారు. దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో అర్హులకు పించన్లు అందిస్తున్నామని, ఒకటొవ తేదీనే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నామని గుర్తు చేశారు.

**పార్టీలకు అతీతంగా ప్రాజెక్టులను కాపాడాలి..!**

మాజీ ఎమ్మెల్యే దుర్గాంబ హయంలో జెర్రివాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ తీసుకొచ్చి.., అనేక గ్రామాలకు సాగు,తాగు నీరు అందించిందని, అటువంటి ప్రాజెక్ట్ ను రైతులు పార్టీలకు అతీతంగా కాపాడుకోవాలని కోరారు. 78 సంవత్సరాల స్వతంత్ర భారతంలో ఏ ప్రభుత్వం చేపట్టలేనన్ని



ఇరిగేషన్ ప్రాజెక్టులను కూటమి ప్రభుత్వం చేపడుతోందని చేప్పారు. దశాబ్దాలనాటి కల వరికపూడిశెలను నిర్మించి తీరుతామన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా 130 గ్రామాలకు తాగునీరు అందించే మెగా వాటర్ గ్రిడ్ ను మన నియోజకవర్గంలో చేపడుతున్నామని వెల్లడించారు. దాదాపు రూ. 850 కోట్లతో నాగార్జునసాగర్ మేకలగొంది వద్ద హెవీ మోటర్స్ తో, స్టోరేజ్ వాటర్ ట్యాంకులతో భారీ నిర్మాణాలు చేపట్టి.., వాటి ద్వారా మరో రెండు నియోజకవర్గాలకు సైతం తాగునీటిని ఇక్కడి నుంచే అందించబోతున్నామన్నారు. ఈ ప్రాజెక్ట్ కు వచ్చే నెలలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేతుల మీదిగా శంకుస్థాపన చేయనున్నారని ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ప్రసాద్, టీడీపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి.. ప్రధాన సమస్యలపై మంత్రి లోకేశ్‌తో చర్చించాను

### గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారిని కూటమి ప్రభుత్వం చట్టప్రకారం శిక్షిస్తుందని లోకేశ్ తెలిపారు : ప్రత్తిపాటి.

### తల్లికి వందనం అమలుతో వైసీపీ చౌకబారు విమర్శలకు లోకేశ్ చెక్ పెట్టారు : ప్రత్తిపాటి.



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూన్ 27:**

చిలకలూరిపేట: నియోజకవర్గ అభివృద్ధి... పలు ప్రధాన సమస్యలపై మంత్రి నారాలోకేశ్ తో చర్చించడం జరిగింది. శుక్రవారం ఉదయం లోకేశ్ ను ఉండవల్లిలోని ఆయన నివాసంలో కలిసి... గత ప్రభుత్వ దోపిడీ.. అనాలోచిత చర్యలతో నియోజకవర్గానికి జరిగిన నష్టంపై చర్చించాను. యువగళం సమయంలో పలు సమస్యల్ని లోకేశ్ కు తెలియచేశాను. నేడు మరోసారి వాటి పరిష్కారంపై ప్రభుత్వం వెంటనే దృష్టిసారించేలా చొరవ తీసుకోవాలని ఆయన్ని అభ్యర్థించాను. కొండవీడుకోటను సందర్శించి, దాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై మీ ఆలోచనలు, కేంద్ర...రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చించి చారిత్రకపర్యాటక ప్రదేశానికి తగిన గుర్తింపు వచ్చేలా చూడాలని లోకేశ్ ను కోరాను. దానిపై ఆయన వెంటనే తన సమ్మతి తెలియచేశారు. గత ప్రభుత్వంలో అవినీతికి పాల్పడిన వారు ఇప్పటికీ చట్టాన్ని ఖాతరు చేయకుండా వ్యవస్థల్ని మేనేజ్ చేస్తూ యథేచ్ఛగా కూటమిప్రభుత్వంపై తప్పుడు విమర్శలు చేస్తున్నారని. వారిపై చట్టప్రకారం కఠినచర్యలు తీసుకోవాలని లోకేశ్ ను కోరాను. దానిపై ఆయన స్పందిస్తూ .. తప్పుచేసిన వారెవరూ న్యాయస్థానాల నుంచి తప్పించుకోలేరని, కాలాతీతమైనా కచ్చితంగా వైసీపీ కాలకేయులకు తగిన శిక్ష పడుతుందని స్పష్టంచేశారు. 'కార్యకర్తే అధినేత' నినాదం పార్టీ శ్రేణులకు తగిన గుర్తింపునిచ్చిందని, సూపర్-6 అమలైతే టీడీపీ.. కూటమిప్రభుత్వానికి ప్రజల్లో మంచి మైలేజ్ వస్తుందని లోకేశ్ కు తెలియచేశాను.

**తల్లికి వందనంతో వైసీపీ చౌకబారు విమర్శలకు లోకేశ్ చెక్ పెట్టారు..**

తల్లికి వందనం పథకం అమలుతో వైసీపీ చౌకబారు విమర్శలకు చెక్ పెట్టారని లోకేశ్ ను అభినందించడం జరిగింది. ఇటీవలే పథకం అమలుపై స్వయంగా మహిళల అభిప్రాయాలు తెలుసుకున్నానని.. వారు ప్రభుత్వంపై, ముఖ్యంగా తమ పనితీరుపై ఎంతో సంతోషంగా ఉన్నారని లోకేశ్ కు తెలియచేశాను. ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న నూతన సంస్కరణ లపై లోకేశ్ ను అడిగి తెలుసుకున్నాను. కూటమి ప్రభుత్వ ఏడాదిపాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి..సంక్షేమాన్ని లోకేశ్ కు తెలియచేశాను. సుపరిపాలనలో తొలిఅడుగులో భాగంగా త్వరలో నియోజకవర్గంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనుల గురించి ఆయనతో చర్చించాను. అని ప్రత్తిపాటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేశారు.

# చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారం సక్రమంగా అందాలి -ఎమ్మెల్యే నసీర్







**పెన్ పవర్, గుంటూరు, జూన్. 27.**

అంగన్ వాడీ కేంద్రాలను మరింత బలోపేతం చేస్తామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. శుక్రవారం స్థానిక పొత్తూరువారితోట 3వ లైన్ గవర్నమెంట్ ఉర్దూ అంగన్వాడీ స్కూల్ (బావుడి స్కూల్ )లో ఇండక్షన్ స్టవ్ ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో అంగన్వాడీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాది కాలంలోనే అంగన్వాడీలను సీఎం చంద్రబాబు నాయుడు పటిష్టంగా మారుస్తున్నారని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్ లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో చిన్నారులకు, బాలింతలకు, గర్భిణులకు పౌష్టిక ఆహారంతోపాటు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నారని తెలిపారు. రాబోయే ఏడాది కాలంలో అంగన్వాడీ కేంద్రాలలో మరికొన్ని సౌకర్యాలు కల్పిస్తామని, వీటి ద్వారా ప్రజలకు మరింత సేవలందేలా చూస్తామని పేర్కొన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో కొన్ని ప్రాంతాల్లో అంగన్వాడీ కేంద్రాల అవసరమని తెలిపారు. ఈ క్రమంలో తొమ్మిది సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణులు, బాలింతల ఆరోగ్యం పట్ల ఎప్పటికప్పుడు ఆరోగ్య సిబ్బందికి సమాచారం అందిస్తూ వారికి అందాల్సిన పౌష్టికాహారాన్ని క్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ పరంగా సరుకులు సక్రమంగా అందుతున్నాయా ? లేదా ? అని అంగన్ వాడీ కార్యకర్తలను అడిగి తెలుసుకున్నారు. దీనిపై అంగన్వాడి కార్యకర్తలు అన్ని సౌకర్యాలు బాగున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, పోతురాజు సమత,మాజీ డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జ్ కొనకల సత్యం, డివిజన్ అధ్యక్షులు కుద్దూస్, చిలకా వెంకట్, కోట పిచ్చిరెడ్డి, ఫారుక్, వంగర ఏడుకొండలు, పద్మావతి, విజయ్, భాషి తదితరులు పాల్గొన్నారు.

## ఎడిటర్ వ్యూ

# కమలం కన్ను పడిందా?

వైసీపీ అధినేత జగన్ చేస్తున్న వ్యాఖ్యలపై కూటమి పార్టీలోని రెండు పార్టీలే ఎక్కువగా స్పందిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ ఎటూ అందులో ముందుంటుంది. ఇక జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ కూడా జగన్ వ్యాఖ్యలకు గట్టిగానే కౌంటర్ ఇస్తున్నారు. కానీ మూడో మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ మాత్రం జగన్ విషయంలో ఎందుకో మౌనంగా ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ చేసే విమర్శలను తిప్పికొట్టడానికి బీజేపీ నేతలు ఎవరూ పెద్దగా ముందుకు రావడం లేదు. రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి నేతలు ఎవరూ జగన్ పై విమర్శలు చేయకపోవడం ఇప్పుడు ఏపీ పాలిటిక్స్ లో హాట్ టాపిక్ గా మారిందంటున్నారు. కనీసం రాష్ట్రంలో బీజేపీ లో ఉన్న జగన్ వ్యతిరేక నేతలు కూడా పెదవి విప్పడం లేదు.

**మోదీ మొదలు...**

ప్రధాని నరేంద్ర మోదీ నుంచి మొదలు పెడితే కేంద్ర మంత్రులు రాష్ట్రానికి వచ్చినా జగన్ ప్రస్తావన తేవడం లేదంటున్నారు తెలుగు తమ్ముళ్లు. గతంలో రాష్ట్రానికి వస్తే మోదీ, నిర్మాలా సీతారామన్, అమిత్ షా వంటి వారు వచ్చినప్పుడు చంద్రబాబు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా విమర్శలు చేసే వారని, కానీ నేడు కేంద్ర మంత్రులు సయితం జగన్ పేరు ప్రస్తావించకపోవడం ఎక్కడో డౌట్ కొడుతుందని అంటున్నారు. రాజధాని అమరావతి పనుల రీలాంచ్ కు వచ్చిన సందర్భంలోనూ ప్రధాని నరేంద్ర మోదీ జగన్ పేరును తన ప్రసంగంలో చోటు ఇవ్వలేదు. ఇక జగన్ కు బీజేపీలో వ్యతిరేకులు రాష్ట్రంలో చాలా మంది నేతలున్నారు. పురంద్రీశ్వరి, సుజనా చౌదరి, సీఎం రమేష్ వంటి వారు కూడా మౌనంగా ఉన్నారు.

**జగన్ పర్యటనల్లో...**

వైఎస్ జగన్ పర్యటన నేపథ్యంలో ఇటీవల పొదిలి, రెంటపాళ్ల పర్యటనల్లో అపశృతి జరిగింది. పొదిలిలో వైసీపీ కార్యకర్తలు పోలీసులపై రాళ్లు రువ్వారంటూ కేసు నమోదయింది. అలాగే రెంటపాళ్ల పర్యటనలో జగన్ వాహనం కింద పడి సింగయ్య అనే వ్యక్తి మృతి చెందినట్లు మరో కేసు నమోదయింది. అయినా సరే టీడీపీ, జనసేన నేతలు మినహాయించి బీజేపీ నేతల నుంచి రియక్షన్ పెద్దగా రాకపోవడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశమైంది. టీడీపీ సోషల్ మీడియాలో కూడా పలువురు సైకిల్ పార్టీ అభిమానులు ఇదే అనుమానాలను ప్రశ్నిస్తున్నారు. జగన్ పట్ల అంత సాఫ్ట్ కార్నర్ కమలం పార్టీకి ఎందుకు వచ్చిందన్న ప్రశ్నలతో అధినాయకత్వాన్ని నిలదీస్తున్నారు.

**నివేదికలు అందాయా?**

జగన్ పర్యటనలకు వస్తున్న ప్రజా స్పందనతో కేంద్ర ఇంటలిజన్స్ నివేదికలు ఏమైనా బీజేపీకి అందాయా? అన్న అనుమానాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర పార్టీ నుంచి ఆదేశాలు ఏమైనా వచ్చాయా? అని ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వంపై దారుణమైన విమర్శలు చేస్తున్నప్పటికీ కమలం పార్టీ నేతలు కామ్ గా ఎందుకుంటున్నారని? ఇదేదో లోపాయికారీ ఒప్పందంలా తమకు అనిపిస్తుందని కొందరు టీడీపీ సీనియర్ నేతలు కూడా అభిప్రాయపడుతున్నారు. అదే నిజమయితే కూటమికి భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు కాక తప్పదన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. ఎన్నికలకు ముందు విమర్శలుచేసిన వారు ఇప్పుడు చేయకపోవడాన్ని చాలా మంది సోషల్ మీడియా హ్యాండిల్స్ లో గుర్తు చేస్తున్నారు.

# చంద్రబాబు... తెలుగు ప్రజలకు దేవుడు పంపిన వరం

- మొదటి పేజి తరువాయి

**చంద్రబాబు పనితీరు అద్భుతం**

ఈ సందర్భంగా బాబా రామ్‌దేవ్ మాట్లాడుతూ, "సృజనాత్మకత, ఉత్పాదకత, వృత్తి నైపుణ్యం, సామర్థ్యం వంటి గుణాలకు చంద్రబాబు కేరాఫ్ అడ్రస్. రాష్ట్ర ప్రగతి కోసం ఆయనకున్న దార్శనికత మరెవరికీ లేదు. అందరికంటే ఒక అడుగు ముందుండి ఆలోచించడం ద్వారా ఆయన తన జీవసంబంధమైన వయసును కూడా రివర్స్ చేశారు" అని అన్నారు. విదేశీ పర్యటనలకు వెళ్లే పర్యాటకులు పారిస్, స్విట్జర్లాండ్ వంటి ప్రాంతాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని అద్భుతమైన పర్యాటక ప్రాంతాలను కూడా సందర్శించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర పర్యాటక రంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు.

**ఏపీలో పతంజలి భారీ ప్రాజెక్టులు**

ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని బాబా రామ్‌దేవ్ ప్రకటించారు. చిత్తూరు జిల్లాలోని హార్సిలీ హిల్స్‌లో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఒక వెల్‌నెస్ సెంటర్‌ను పతంజలి సంస్థ ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. అదేవిధంగా, కోనసీమలోని దిండి వంటి ప్రాంతాల్లో 'వెడ్డింగ్ క్రూయిజ్ బోట్' తరహా ప్రాజెక్టును చేపట్టేందుకు ఆసక్తిగా ఉన్నామన్నారు. భారతీయ సంప్రదాయ వివాహ వేడుకలను నిర్వహించేందుకు వీలుగా 'డెస్టినేషన్ వెడ్డింగ్' ప్రాజెక్టును అభివృద్ధి చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతిస్తే, ఏపీ పర్యాటకానికి తాను ప్రచారకర్తగా వ్యవహరిస్తానని ఆయన ముందుకొచ్చారు. కార్యక్రమం అనంతరం, హరిద్వార్ నుంచి తెచ్చిన పవిత్ర గంగాజలాన్ని చంద్రబాబుకు అందజేశారు.

**రూ. 10,329 కోట్ల విలువైన ఒప్పందాలు**

ఈ కాన్‌క్లేవ్‌లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో రాష్ట్ర పర్యాటక రంగంలో కీలక ఒప్పందాలు జరిగాయి. మొత్తం 82 ప్రాజెక్టులకు సంబంధించి రూ. 10,329 కోట్ల విలువైన అవగాహన ఒప్పందాలపై ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థతో పలు కంపెనీలు సంతకాలు చేశాయి. అనంతరం, ముఖ్యమంత్రి చంద్రబాబు, బాబా రామ్‌దేవ్‌తో కలిసి పర్యాటక బ్రోచర్, కాఫీ టేబుల్ బుక్, పర్యాటక ఈవెంట్ల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అంతకుముందు, హోటల్ గదుల తరహాలో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిన టూరిజం క్యారవాన్‌లను సీఎం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రాష్ట్ర పర్యాటక రంగానికి కొత్త ఊపునిస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# తిరుమల కల్తీ లడ్డూ కేసు... సుప్రీంకోర్టుకు సిట్ నివేదిక

- మొదటి పేజి తరువాయి

న్యాయస్థానానికి సమర్పించింది. దర్యాప్తులో వెలుగుచూసిన కీలక అంశాలతో కూడిన ఈ నివేదికను రెండు రోజుల క్రితం సీల్డ్ కవర్‌లో సుప్రీంకోర్టుకు అందజేసింది.

ఈ కేసు దర్యాప్తులో ఇప్పటివరకు సాధించిన పురోగతిని, నిందితులు వివిధ న్యాయస్థానాలలో దాఖలు చేసిన పిటిషన్ల వివరాలను సిట్ తన నివేదికలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలుస్తోంది. కేసు విచారణ సజావుగా సాగకుండా నిందితులు సృష్టిస్తున్న అడ్డంకుల గురించి కూడా న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. దర్యాప్తు ప్రక్రియను అడ్డుకునేందుకు నిందితులు ప్రయత్నిస్తున్నారని సిట్ తన నివేదికలో పేర్కొన్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

అంతేకాకుండా, ఈ కేసులో మరిన్ని తీవ్రమైన ఆరోపణలను కూడా సిట్ తన నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. నిందితులు సాక్షులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, వారిని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిట్ పేర్కొన్నట్టు సమాచారం. ఈ అంశాలను తీవ్రంగా పరిగణించిన దర్యాప్తు బృందం, వాటిని నివేదికలో పొందుపరిచి సుప్రీంకోర్టుకు తెలియజేసింది. సిట్ నివేదికతో ఈ కేసు విచారణ మరింత వేగవంతం అయ్యే అవకాశం ఉందని న్యాయ నిపుణులు భావిస్తున్నారు.

# రేపు నిజామాబాద్‌కు కేంద్ర మంత్రి అమిత్ షా రాక

నిజామాబాద్ జిల్లా రైతులు ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ఈ కార్యాలయం ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమం కోసం ఆయన ఈ నెల 29వ తేదీన నిజామాబాద్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనకు సంబంధించి బీజేపీ వర్గాలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నాయి.కేంద్ర మంత్రి అమిత్ షా ఈ నెల 29న మధ్యాహ్నం 1 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి ఆయన నేరుగా నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన పసుపు బోర్డు ప్రధాన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. జిల్లా రైతుల చిరకాల డిమాండ్‌గా ఉన్న పసుపు బోర్డు కార్యాలయాన్ని ఆయన అధికారికంగా ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు.

# వివేకా హంతకులను పట్టించింది టెక్నాలజీనే

- మొదటి పేజి తరువాయి

జవాబుదారీతనం పెరుగుతుంది. డ్రోన్లను... సీసీ టీవీ కెమెరాలు అన్ని చోట్లా పెడుతున్నాం. రౌడీలు గొడవ చేస్తే... ఆధారాలతో వారి చొక్కా పట్టుకునే పరిస్థితి తెస్తాం. ఇష్టానుసారంగా గంజాయి అమ్ముతాం, సేవిస్తాం, పండిస్తాం అంటే కుదరదు... తాటతీస్తాం. ఆడబిడ్డలను గొడవ చేస్తాం... అత్యాచారాలను చేస్తాం అంటే కుదరదు. ఏఐ లేనప్పుడే కంట్రోల్ చేశాం... ఇప్పుడు టెక్నాలజీ అందుబాటులోకి వచ్చింది... ఆధారాలు చాలా సులువుగా లభిస్తాయి. తప్పు చేస్తే... ప్రభుత్వం ఏం చేయాలో అది చేసి చూపిస్తాం. యువత టెక్నాలజీతో లబ్ధి పొందాలి. గతంలో ఐటీని ప్రమోట్ చేశాం. ఇప్పుడు క్వాంటం వ్యాలీ ద్వారా తెలుగు సత్తాను చాటబోతున్నాం. అమెరికాలో సిలికాన్ వ్యాలీ... ఇక్కడ క్వాంటం వ్యాలీ. వర్క్ లోకల్లీ...

థింక్ గ్లోబల్లీ... యాక్ట్ గ్లోబల్లీ అనే విధంగా ప్రస్తుతం ప్రపంచం రూపాంతరం చెందుతోంది" అని ముఖ్యమంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, హోం మంత్రి అనిత, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా పాల్గొన్నారు.

# జగన్‌పై తొందరపాటు చర్యలొద్దు.. పోలీసులకు హైకోర్టు ఆదేశం

- మొదటి పేజి తరువాయి

జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య మృతికి వైఎస్ జగనే కారణమంటూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఈ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టును ఆశ్రయించారు. బుధవారం లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా, ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ కేసులో నిందితులుగా ఉన్నవారు క్వాష్ పిటిషన్లు దాఖలు చేసినందున, వారిపై దూకుడుగా వ్యవహరించవద్దని పోలీసు శాఖకు న్యాయమూర్తి సూచించారు.ఈ కేసులో జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, వ్యక్తిగత సహాయకుడు నాగేశ్వర్ రెడ్డి, వైసీపీ నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిలను కూడా పోలీసులు నిందితులుగా చేర్చారు. వారంతా కూడా తమపై నమోదైన కేసులను కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో వేర్వేరుగా క్వాష్ పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లన్నింటిపై కలిపి న్యాయస్థానం విచారణ జరుపుతోంది.

కాగా, జగన్ ప్రచార వాహనం కింద పడటం వల్లే సింగయ్య మృతి చెందాడని చెప్పడానికి స్పష్టమైన వీడియో ఫుటేజ్ అందుబాటులో ఉందని గుంటూరు ఎస్పీ సతీశ్ కుమార్ గతంలో వెల్లడించారు. సంఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్, డ్రోన్ దృశ్యాలు, స్థానికులు తీసిన వీడియోలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే జగన్‌పై కేసు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు.

# ఏపీఎన్ఆర్‌టీ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన వేమూరు రవికుమార్

- మొదటి పేజి తరువాయి

మధ్య ఆయన పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలుగు వాళ్లు ఎక్కడున్నా నెంబర్ వన్ గా ఉండాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ ల లక్ష్యాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాసాంధ్రుల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ఎన్నారైలను రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేయడమే తమ ప్రధాన లక్ష్యమని రవికుమార్ తెలిపారు. కేవలం ఉద్యోగులుగానే ఉన్న ప్రవాసులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళతామన్నారు. విదేశాల్లో చదువుకుంటున్న తెలుగు విద్యార్థులకు మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించేందుకు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సహకారంతో శిక్షణా కార్యక్రమాలు చేపడతామని వివరించారు. వివిధ దేశాల్లోని ప్రభుత్వ కో-ఆర్డినేటర్లతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

అమరావతిలో రూ.950 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన ఎన్నారై ఐకానిక్ టవర్ నిర్మాణాన్ని రాబోయే రెండేళ్లలో పూర్తి చేస్తామని వేమూరు రవికుమార్ హామీ ఇచ్చారు. ప్రవాసాంధ్రులకు భరోసా కల్పించేందుకు ప్రత్యేక ఇన్సూరెన్స్ పథకాలను అందుబాటులోకి తెస్తామని, దీనికి ఏపీఎన్ఆర్‌టీ ఒక వారధిగా పనిచేస్తుందని అన్నారు. విదేశాల్లో తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను ప్రోత్సహించేందుకు శ్రీవారి కల్యాణం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఎన్నారైల పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపీఎన్ఆర్‌టీ కీలక వేదికగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమానికి హాజరైన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, ఎన్నారై వ్యవహారాలపై మంచి పట్టున్న రవికుమార్ నియామకం శుభపరిణామమని, ఆయనకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యేలు ఆనందబాబు, ఇంటూరి నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, బ్రాహ్మణ సాధికార సమితి అధ్యక్షులు బుచ్చిరామ్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, ఏపీఎస్ఎస్డీసీ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఏపీ లిడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యరావు, ఏపీ ఎడ్యుకేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, ఏపీఎస్ఎస్డీసీ ఎండీ గణేశ్ కుమార్, ఏపీఎన్ఆర్టీ సొసైటీ సీఈవో హేమలత రాణి, ఏపీ ఎన్ఆర్టీఎస్ డైరెక్టర్లు శేషుబాబు కానూరి, శాంతి,

ఎన్నారై టీడీపీ గల్ఫ్ విభాగం అధ్యక్షుడు రాధాకృష్ణ రవి, ఎన్నారై టీడీపీ కువైట్ విభాగం అధ్యక్షుడు నాగేంద్ర బాబు అక్కిలి, ఎన్నారై మురళీ రాపాకతో పాటు పలువురు ఎన్నారైలు, నాయకులు పాల్గొన్నారు.

# ఊహించని విధంగా గుడివాడలో ప్రత్యక్షమైన కొడాలి నాని

- మొదటి పేజి తరువాయి

దాడి జరిగిన ఘటనకు సంబంధించి కొడాలి నానిపై కేసు నమోదైంది. ఈ కేసులో అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన ముందుగా ఏపీ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, గుడివాడలోని కింది కోర్టులోనే బెయిల్ తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు సూచనల మేరకు, కొడాలి నాని ఈరోజు గుడివాడ కోర్టుకు హాజరై బెయిల్‌కు అవసరమైన పూచీకత్తు పత్రాలను సమర్పించారు. ఇదే కేసుకు సంబంధించి ఇప్పటికే ఆయన అనుచరులు 16 మందికి న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. అయితే, పోలీసుల విచారణ సమయంలో కొందరు అనుచరులు కొడాలి నాని ఆదేశాల మేరకే తాము దాడికి పాల్పడినట్లు అంగీకరించారని సమాచారం.ఎన్నికల ఫలితాల తర్వాత దాదాపు ఏడాది పాటు నియోజకవర్గానికి దూరంగా ఉన్న కొడాలి నాని, ఇప్పుడు కోర్టు వ్యవహారంలో గుడివాడకు రావడంతో స్థానిక రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. ఆయన రాక గురించి తెలుసుకున్న వైసీపీ కార్యకర్తలు, అభిమానులు కోర్టు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకోవడంతో అక్కడ కొంత సందడి వాతావరణం నెలకొంది.

# ఏపీ విద్యాశాఖ కమిషనర్ పై హైకోర్టు ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

ఈ కేసులో భాగంగా కమిషనర్ విజయరామరాజు వ్యక్తిగతంగా కోర్టు ముందు హాజరు కావాలని శుక్రవారం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.రాష్ట్రంలోని ఎయిడెడ్ పాఠశాలల్లో ఏళ్ల తరబడి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ నిలిచిపోయింది. ఈ నియామకాలు చేపట్టేందుకు వీలుగా తగిన మార్గదర్శకాలతో గతంలో హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అయినప్పటికీ, విద్యాశాఖ అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయలేదు. దీంతో సంబంధిత పాఠశాల యాజమాన్యాలు ప్రభుత్వ వైఖరిని సవాలు చేస్తూ హైకోర్టును ఆశ్రయించాయి.

విద్యాశాఖ అధికారులు కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగానే అమలు చేయడం లేదని, ఇది కోర్టు ధిక్కరణ కిందకే వస్తుందని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. ఈ వాదనలతో ఏకీభవించిన న్యాయస్థానం, విద్యాశాఖ తీరుపై అసహనం వ్యక్తం చేసింది. కోర్టు ఆదేశాల అమలులో జాప్యానికి గల కారణాలను వివరించాలని కమిషనర్‌ను ఆదేశించింది.

ఈ నేపథ్యంలో, జులై 11వ తేదీన వ్యక్తిగతంగా కోర్టు విచారణకు హాజరు కావాలని కమిషనర్ విజయరామరాజుకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది.

# ఇరాన్ పై దాడులను హిరోషిమా అణు దాడులతో పోల్చిన ట్రంప్... జపాన్ తీవ్ర ఆగ్రహం

- మొదటి పేజి తరువాయి

తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

**అసలేం జరిగింది?**

ట్రంప్ విలేకరులతో మాట్లాడుతూ, ఇరాన్‌పై జరిపిన దాడుల గురించి ప్రస్తావించారు. అమెరికా నిఘా వర్గాలు అంచనా వేసినట్లుగా ఇరాన్ అణు కార్యక్రమం కేవలం కొన్ని నెలలు మాత్రమే వెనక్కి వెళ్లలేదని, దశాబ్దాల పాటు కోలుకోలేనంతగా దెబ్బతీశామని ఆయన వాదించారు. ఈ క్రమంలో, "ఆ దాడితో యుద్ధం ముగిసింది. నేను హిరోషిమా, నాగసాకి ఉదాహరణలు వాడాలనుకోవడం లేదు, కానీ ఇరాన్ పై దాడి కూడా దాదాపు అలాంటిదే" అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

**భగ్గుమన్న జపాన్**

ట్రంప్ చేసిన ఈ పోలికపై జపాన్‌లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. ప్రపంచంలో అణుదాడికి గురైన ఏకైక దేశంగా జపాన్ ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించింది. 1945 ఆగస్టులో జరిగిన ఈ దాడుల్లో సుమారు 1,40,000 మంది ప్రాణాలు కోల్పోగా, లక్షలాది మంది ఇప్పటికీ ఆనాటి గాయాల తాలూకు ఆరోగ్య సమస్యలతో జీవిస్తున్నారు.

ఈ వ్యాఖ్యలపై నాగసాకి నగర మేయర్ షిరో సుజుకి స్పందిస్తూ, "ట్రంప్ వ్యాఖ్యలు అణుబాంబు దాడిని సమర్థించేలా ఉన్నాయి. బాంబు దాడికి గురైన నగరం తరఫున ఇది మాకు చాలా విచారకరం" అని అన్నారు. నోబెల్ శాంతి బహుమతి గ్రహీత, అణుబాధితుల హక్కుల సంస్థ 'నిహాన్ హిడాంక్యో' సహ-అధ్యక్షుడు మిమాకి తోషియుకి కూడా ట్రంప్ మాటలను తీవ్రంగా విమర్శించారు. ఈ వ్యాఖ్యలు అంగీకారయోగ్యం కాదని ఆయన పేర్కొన్నారు. ఇదే సంస్థకు చెందిన మరో బాధితురాలు టెరుకో యోకోయామా మాట్లాడుతూ, నాకు తీవ్రమైన ఆగ్రహం కలుగుతోంది అని వ్యాఖ్యానించారు.

**నిరసనలు, తీర్మానాలు**

ట్రంప్ తన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం నాడు హిరోషిమాలో బాధితులు, పౌరులు నిరసన ప్రదర్శన చేపట్టారు. మరోవైపు, హిరోషిమా చట్టసభ సభ్యులు అణ్వాయుధాల వినియోగాన్ని సమర్థించే ఎలాంటి ప్రకటననైనా తిరస్కరిస్తున్నట్లు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. అన్ని సాయుధ ఘర్షణలను శాంతియుతంగానే పరిష్కరించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ఈ విషయంపై జపాన్ ప్రభుత్వం అధికారికంగా ఫిర్యాదు చేస్తుందా అని ప్రశ్నించగా, జపాన్ చీఫ్ క్యాబినెట్ సెక్రటరీ హయాషి యోషిమాస స్పందిస్తూ.. "అణుబాంబుల విషయంలో మా వైఖరిని వాషింగ్టన్‌కు పదేపదే స్పష్టం చేశాం" అని తెలిపారు. ట్రంప్ వ్యాఖ్యలు అమెరికా-జపాన్ సంబంధాలలో ఉన్న సున్నితమైన చారిత్రక అంశాన్ని మరోసారి చర్చకు తీసుకువచ్చాయి.

# లెబనాన్ లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఇజ్రాయెల్ భీకర దాడులు

- మొదటి పేజి తరువాయి

తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

లెబనాన్‌లోని పర్వత ప్రాంతాలలో ఉన్న హెజ్‌బొల్లా భూగర్భ స్థావరాలే లక్ష్యంగా తమ వైమానిక దళం ఈ దాడులు జరిపిందని ఇజ్రాయెల్ అధికారులు తెలిపారు. ఈ దాడుల్లో హెజ్‌బొల్లాకు చెందిన కీలక ఆయుధాగారాలను ధ్వంసం చేశామని వారు వెల్లడించారు. గతేడాది నవంబర్‌లో అమెరికా మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్, హెజ్‌బొల్లా మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి, హమాస్‌కు మద్దతుగా హెజ్‌బొల్లా దాడులు చేయడంతోనే ఈ ప్రతిదాడులకు దిగినట్లు ఇజ్రాయెల్ స్పష్టం చేసింది.

**భారీ నష్టం.. శిథిలాల కింద ప్రజలు**

ఇజ్రాయెల్ ప్రయోగించిన బంకర్ బస్టర్ బాంబుల ధాటికి అనేక భవనాలు దెబ్బతిన్నాయని, ఈ ఘటనలో పలువురు పాలస్తీనియన్లు గాయపడ్డారని లెబనాన్ వార్తా సంస్థలు నివేదించాయి. బాంబుల తీవ్రతకు కూలిన భవనాల శిథిలాల కింద మరికొందరు చిక్కుకుపోయారని, వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అక్కడి అధికారులు తెలిపారు.

## వెస్టిండీస్‌కు మూడు సార్లు అన్యాయం.. ఆస్ట్రేలియాకు
# అనుకూలంగా థర్డ్ అంపైర్ నిర్ణయాలు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాతో జరుగుతున్న తొలి టెస్టులో ఆతిథ్య వెస్టిండీస్ గట్టి పోటీనిస్తుంది. పటిష్టమైన కంగారూల జట్టును ఓడించినంత పని చేస్తోంది. బ్యాటింగ్ లో విఫలమైనా.. బ్యాటర్లు అద్భుతంగా రాణించడంతో తొలి టెస్టులో ఆస్టేలియాను కంగారు పెడుతుంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో 4 వికెట్ల నష్టానికి 92 పరుగులు చేసింది. క్రీజ్ లో వెబ్ స్టర్ (19), ట్రావిస్ హెడ్ (13) ఉన్నారు. ప్రస్తుతం ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో 82 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ మ్యాచ్ లో వెస్టిండీస్ కు థర్డ్ అంపైర్ ఇస్తున్న నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.


**క్యారీ కింద పెట్టినా ఔట్:**
వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో షాయ్ హోప్ ఔట్ ఆశ్చర్యకరంగా అనిపిస్తుంది. బ్యూ వెబ్‌స్టర్ వేసిన బంతిని ఆడే క్రమంలో హోప్ బ్యాట్ ఇన్‌సైడ్ ఎడ్జ్‌లో తగిలి బంతి వికెట్ కీపర్ అలెక్స్ క్యారీ ఎడమ వైపుకు వెళ్లింది. కష్ట తరమైన ఈ క్యాచ్ ను ఆసీస్ వికెట్ కీపర్ డైవ్ చేసి ఒంటి చేత్తో అందుకున్నాడు. అయితే బంతి గ్లోవ్ లో పడకుండా అంతకంటే ముందు నేలను తాకినట్లు రీప్లేలో అనిపించింది. అయితే థర్డ్ అంపైర్ మాత్రం ఔటిచ్చాడు.

**అల్ట్రాఎడ్జ్ అయినా ఎల్బీడబ్ల్యూగా అవుట్:**
వెస్టిండీస్ కెప్టెన్ రోస్టన్ చేజ్ తొలి ఇన్నింగ్స్‌లో ఎల్బీడబ్ల్యూగా ఔట్ కావడం తీవ్ర విమర్శలకు గురి చేస్తుంది. ఆసీస్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ వేసిన 50వ ఓవర్లో చేజ్ బంతిని డిఫెన్స్ ఆడాడు. అయితే బంతి ప్యాడ్లను తాకడంతో ఆసీస్ ఆటగాళ్లు అప్పీల్ చేశారు. రీప్లేలో బాల్ బ్యాట్ కు తగిలినట్టు అల్ట్రాఎడ్జ్ లో చూపించింది. అయితే థర్డ్ అంపైర్ బ్యాట్, బంతి మధ్య గ్యాప్ ఉందని భావించి ఎల్బీడబ్ల్యూ అంటూ ఔటిచ్చాడు.

**హెడ్ క్యాచ్ వివాదాస్పదం:**
ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్ చేస్తుండగా మరొక నిర్ణయం షాకింగ్ గా అనిపించింది. షమర్ జోసెఫ్ వేసిన బంతిని హెడ్ షాట్ ఆడదామని చూస్తే ఎడ్జ్ తీసుకొని వికెట్ కీపర్ హోప్ చేతుల్లోకి వెళ్ళింది. క్లీన్ క్యాచ్ అవునో కాదో అనే అనుమానంలో ఆన్ ఫీల్డ్ అంపైర్ నిర్ణయాన్ని థర్డ్ అంపైర్ కు వదిలేశాడు. థర్డ్ అంపైర్ బాల్ చేతుల్లో పడిందో లేదో అని ఖచ్చితంగా చెప్పలేకపోయాడు. ఖచ్చితమైన ఆధారాలు లేవని నాటౌట్ గా ప్రకటించాడు. ఈ మూడు నిర్ణయాలు వెస్టిండీస్ కు ప్రతికూలంగా మారాయి. ఒకవేళ వెస్టిండీస్ ఈ టెస్టులో ఓడిపోతే అంపైర్ నిర్ణయాలే అని నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు.

ఈ మ్యాచ్ విష యానికి వస్తే 4 వికెట్ల నష్టానికి 57 పరుగులతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ 190 పరుగులకు ఆలౌటైంది. ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ లో 180 పరుగులకు ఆలౌట్ కావడంతో వెస్టిండీస్ కు తొలి ఇన్నింగ్స్ లో 10 పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. రెండో రోజు హోప్ (48) రాణించగా కెప్టెన్ ఛేజ్ 44 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో స్టార్క్ మూడు వికెట్లుయి తీసుకున్నాడు. హేజల్ వుడ్, కమ్మిన్స్, వెబ్ స్టర్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. లియోన్ కు ఒక వికెట్ దక్కింది.

# ఇండియాలో కోహ్లీనే టాప్.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్క పోస్ట్‌తో రూ.12 కోట్లు




**హైదరాబాద్ పెన్ పవర్:** ఆటలోనే కాదు.. ఆర్జనలోనూ టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ దుమ్మురేపుతున్నాడు. ఫోర్బ్స్ రిచ్చెస్ట్ అథ్లెట్ల జాబితాలో చోటు సంపాదించిన విరాట్.. మరో ఘనతను కూడా సాధించాడు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భారీ మొత్తం సంపాదిస్తూ దూసుకెళ్తున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా 274 మిలియన్ల ఫాలోవర్స్ కలిగివున్న కోహ్లీ.. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్కో పోస్టుకు రూ.12 కోట్లు ఆర్జిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఇన్‌స్టా సంపాదనలో విరాట్ కోహ్లీ 14 స్థానంలో ఉండగా.. ఇండియా తరపున అగ్రస్థానంలో ఉన్నాడు.

ఇన్‌స్టా సంపాదనలో ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో రొనాల్డో (658 మిలియన్), మెస్సి (505 మిలియన్) మాత్రమే కోహ్లీ కంటే ముందున్నారు. రొనాల్డో ఒక్కో పోస్టుకు రూ.27 కోట్లు వసూలు చేస్తుండగా.. మెస్సి రూ.22 కోట్లు వసూలు చేస్తున్నారు. కాగా, కోహ్లీ నికర విలువ రూ.1000 కోట్లకు పైనే ఉన్నట్టు సమాచారం. ఇంస్టాగ్రామ్ సంపాదనలో కోహ్లీ మాత్రమే ఇండియా నుంచి టాప్-20 లో ఉన్నాడు.

**రూ.80 కోట్ల విలువైన ఇల్లు**
కోహ్లీ ప్రాపర్టీస్ విలువు రూ.1050 కోట్లుగా ఉన్నట్టు సమాచారం. ముంబైలో రూ.34 కోట్లు విలువ చేసే ఇల్లు, గుర్గామ్‌లో రూ.80 కోట్ల విలువైన మరో ఇల్లు ఉన్నట్లు తెలిపింది. ఇక రన్ మెషిన్ వద్ద ఉన్న కార్ల విలువ రూ.30 కోట్ల పైమాటే. ఆడి, రేంజ్ రోవర్, ఫార్చ్యూనర్, బెంట్లీ వంటి లగ్జరీ కార్లున్నాయి.

**బీసీసీఐ నుంచి ఏడాదికి రూ.7 కోట్ల**
కోహ్లీకి క్రికెట్ పరంగా బీసీసీఐ నుంచి ఏడాదికి రూ.7 కోట్ల వార్షిక వేతనం అందుతోంది. దీనికి అదనంగా మ్యాచ్ ఫీజుల రూపంలో ఒక్కో టెస్ట్ మ్యాచ్‌కు రూ.15 లక్షలు, వన్డేకు రూ.6 లక్షలు, టీ20కి రూ.3 లక్షలు తీసుకున్నాడు. ప్రస్తుతం కోహ్లీ వన్డే క్రికెట్ లో మాత్రమే కొనసాగుతున్నాడు. ఇవి కాకుండా ఐపీఎల్‌లో ఆర్సీబీ తరుపున ఆడుతున్నందకు రూ.21 కోట్ల వేతనం తీసుకుంటున్నాడు.

**వ్యాపార ప్రకటనల ద్వారా రోజు రూ.7 నుంచి 10 కోట్లు**
కోహ్లీ వ్యాపార ప్రకటనల ద్వారాఎక్కువ మొత్తం ఆర్జిస్తున్నాడు. రోజుకు రూ.7 నుంచి 10 కోట్లు వసూలు చేస్తున్నాడు. వివో, మింత్రా, గ్రేట్ లర్నింగ్, నాయిస్, వ్రాగన్, బ్లూస్టార్, టూయమ్మీ, ఓలిని, లక్సర్, హెచ్‌ఎస్‌బీసీ, ఊబర్, టూత్సీ, స్టార్ స్పోర్ట్స్, అమెరికన్ టూరిస్టర్, ఎమ్ఆర్ఎఫ్, సింథాల్ సంస్థలకు బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తున్నాడు.

**పెట్టుబడులు..**
కోహ్లీకి సొంతంగా రెండు రెస్టారెంట్స్ ఉన్నాయి. ఇవి కాకుండా ఫుట్‌బాల్ క్లబ్, టెన్నిస్ టీమ్, ప్రో రెజ్లింగ్ లీగ్‌ల్లో కూడా భాగస్వామిగా ఉన్నాడు. ఎమ్‌పీఎల్, డిజిట్, కాన్వో, యూనివర్సల్ స్పోర్ట్స్‌బిజ్, బ్లూట్రైబ్ వంటి కంపెనీల్లో కోహ్లీ పెట్టుబడులు పెట్టాడు. కోహ్లీ తన సతీమణి అనుష్క శర్మతో కలిసి SeVVA'అనే ఎన్‌జీవోను కూడా నడిపిస్తున్నాడు. విరాట్ కోహ్లీ ఫౌండేషన్ పేరిట పేద విద్యార్థులు, క్రికెటర్లకు స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నాడు.

# టీమిండియాలో నో ఛాన్స్.. రిటైర్మెంట్‌పై స్పందించిన పుజారా



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్ తో జరుగుతున్న ప్రతిష్టాత్మక టెస్ట్ సిరీస్ కు భారత క్రికెట్ జట్టులో టీమిండియా వెటరన్ బ్యాటర్ చటేశ్వర్ పుజారాకు స్థానం దక్కించుకోలేకపోయాడు. 2023 దక్షిణాఫ్రికా టూర్ లో భాగంగా ఈ సీనియర్ ప్లేయర్ ను సెలక్టర్లు తప్పించిన సంగతి తెలిసిందే. 2020 నుండి పుజారా ఫామ్ దిగజారుతూ వస్తుంది. గత నాలుగేళ్లలో పుజారా భారత్ తరపున 28 టెస్టు మ్యాచ్ లాడితే యావరేజ్ 30 కంటే తక్కువగానే ఉంది. కేవలం ఒకసారి మాత్రమే మూడంకెల స్కోర్ ను చేరుకోగలిగాడు. నిలకడగా రాణించలేకపోవడం పుజారాకు మైనస్ గా మారింది.దేశవాళీ క్రికెట్ లో బాగా రాణిస్తూ తనను తాను నిరూపించుకున్న పుజారా.. ఇంగ్లాండ్ సిరీస్ లో అవకాశం వస్తుందని భావించినా అది జరగలేదు. 100 టెస్టులు ఆడినా పుజారా అనుభవాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇకపై టీమిండియాలో పుజారా చోటు దక్కించుకోవడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో పుజారా తన రిటైర్మెంట్ పై స్పందించాడు. " క్రికెట్ కు నేను రిటైర్మెంట్ ప్రకటించే ఆలోచనలో లేను. నేను ఇంకా పూర్తి చేయాల్సిన పని ఉందని అనుకుంటున్నాను. నేను నా క్రికెట్‌ను ఆస్వాదిస్తున్నాను. నేను నా ఆటను కొనసాగిస్తాను. రిటైర్మెంట్ గురించి తరువాత ఆలోచిస్తాను. నాకు వర్తమానంలో జీవించడం ఇష్టం". అని పుజారా అన్నాడు.పుజారాకు ఇకపై టీమిండియాలో కనిపించడం దాదాపు అసాధ్యంగానే కనిపిస్తుంది. దశాబ్దకాలంగా భారత టెస్ట్ జట్టులో కీలక పాత్ర పోషించిన అతను ద్రవిడ్ వారసుడిగా పేరు తెచ్చుకున్నారు. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ వంటి దేశాలలో భారత్ సాధించిన విజయాల్లో పుజారా కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. మూడో స్థానంలో పుజారా అడ్డుగోడలా నిలబడుతూ నిలకడగా రాణించాడు. బాగా ఆడుతూ టెస్టుల్లో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్నాడు. ఇప్పటివరకు టీమిండియా తరపున 103 టెస్ట్‌ల్లో 43.60 సగటుతో 7195 పరుగులు చేశాడు. వీటిలో 19 సెంచరీలు.. 35 అర్ధ సెంచరీలు ఉన్నాయి. సౌరాష్ట్ర తరపున ఆడిన తర్వాత దేశీయ క్రికెట్‌లో ఆడుతున్నాడు .

# 'బలగం' బ్లాక్ బస్టర్ కానీ.. తనకేమైంది?

టాలీవుడ్‌లో ఎప్పటికప్పుడు సమీకరణాలు మారిపోతున్నాయి. ప్రేక్షకులు ఓటీటీల ప్రభావంతో థియేటర్లకు రావడానికి పెద్దగా ఆసక్తిని చూపించడం లేదు. దీంతో స్టార్‌లని పక్కన పెడితే మిగతా ఆర్టిస్ట్‌లు, హీరోయిన్‌ల పరిస్థితి కొంత గందరగోళంగా తయారయింది. ఎవరు ఎప్పుడు ఏ సినిమాతో, ఏ సిరీస్‌లో ప్రేక్షకుల ముందుకొస్తారో.. అవకాశాలు లేక ఎప్పుడు కనుమరుగువుతారో తెలియడం లేదు. ఇప్పుడు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటోంది కావ్య కల్యాణ్ రామ్.



**చంద్రిక రవి గ్లామ్ తెరవెనుక క్షణం**

చైల్డ్ ఆర్టిస్ట్‌గా పదకొండు సినిమాల్లో నటించిన ట్రాక్ రికార్డ్ తన సొంతం. - గంగోత్రి - లో వల్లంకి పిట్ట పాటతో అందరినీ ఆకట్టుకుని పాపులర్ అయిన కావ్య కల్యాణ్ రామ్ హారర్ థ్రిల్లర్ మూవీ %-% మసూద%-%తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చింది. తిరువీర్, సంగీత, బాంధవీ శ్రీధర్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సూపర్ నేచురల్ థ్రిల్లర్ బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సాధించిన హీరోయిన్‌గా తొలి ప్రయత్నంలోనే సక్సెస్‌ని అందించింది. దీని తరువాత కమెడియన్ వేణు దర్శకత్వంలో దిల్ రాజు ఫ్యామిలీ వారసులు హర్షిత్‌రెడ్డి, హర్షితా రెడ్డి నిర్మించిన %-%బలగం%-%లో నటించింది. ప్రియదర్శి ప్రధాన పాత్రలో నటించిన ఈ మూవీ ఏ స్థాయిలో సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. మళ్లీ పల్లెల్లోని జనం భారీ సంఖ్యలో థియేటర్లకు పరుగులు తీసేలా చేసి అలనాటి రోజుల్ని గుర్తు చేసింది. పల్లె పల్లెన, సిటీల్లోనూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారి దర్శకుడు వేణు, చిత్ర బృందంపై ప్రశంసల వర్షం కురిపించింది. చిన్న బడ్జెట్‌తో మనసుకు హత్తుకునే భావోద్వేగాల సమాహారంగా తెరకెక్కిన ఈ సినిమా నటుడిగా ప్రియదర్శికి, హీరోయిన్‌గా కావ్య కళ్యాణ్‌రామ్‌కు మంచి పేరు తెచ్చి పెట్టింది.ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ తరువాత ప్రియదర్శి హీరోగా బిజీ అయిపోయాడు. వరుసగా సినిమాలు చేస్తున్నాడు. తనని దృష్టిలో పెట్టుకుని దర్శకులు కథలు రాస్తూ సరికొత్త కథలని తెరపైకి తీసుకొస్తున్నారు. అయితే 'బలగం'లో హీరోయిన్‌గా నటించిన కావ్య కల్యాణ్ రామ్ కెరీర్ మాత్రం ఇందుకు భిన్నంగా సాగుతోంది. ఈ మూవీ తరువాత కావ్య 'ఉస్తాద్%-%తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. 2023లో విడుదలైన ఈ సినిమా డిజాస్టర్ అనిపించుకుంది. అక్కడి నుంచి ఇంత వరకు కావ్య కల్యాణ్‌రామ్ నుంచి మరో సినిమా రాలేదు. ఆమె సినిమా చేసి దాదాపు రెండేళ్లవుతోంది. తను కావాలనే గ్యాప్ తీసుకుందా? లేక ప్రస్తుత పరిస్థితుల కారణంగా తనకు అవకాశాలు రావడం లేదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



**బ్లూ డ్రెస్‌లో దిశా పటానీ డ్రీమీ లుక్ హృదయాలను గెలుచుకుంది**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com